News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :59 | ఖమ్మం | గురువారం, ఏప్రిల్ 17, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

కేసులకు భయపడేది లేదు..

## నేషనల్ హెరాల్డ్ లో తప్పేం జరగలేదు

- దొంగ కేసులు కోర్టులో వీగిపోతాయ్
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- ఈడీ ఆఫీసు వద్ద ఆందోళన




హైదరాబాద్: మోదీ ప్రభుత్వం సోనియా, రాహుల్ గాంధీలపై తప్పుడు కేసులు నమోదు చేసిందని, అవన్నీ కోర్టులో వీగిపోతాయని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఇవాళ హైదరాబాద్ లో సోనియా, రాహుల్ పై ఈడీ చార్జిషీట్ కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. తమ పత్రిక లో తమ పార్టీ డబ్బులు పెడితే మాని లాండరింగ్ కేసు పెట్టడం కుట్ర పూరితమని అన్నారు. నేషనల్ హెరాల్డ్ లో ఎలాంటి తప్పు జరగలేదని అన్నారు. మసిపూసి మారేడు కాయ చేయాలని బీజేపీ చూస్తోందని అన్నారు. మనీ ల్యాండరింగ్ కేసులు 90% ప్రతిపక్ష నేతల మీదే నమోదవుతున్నాయని ఆరోపించారు. ఈడీ అధికారులు స్వయం ప్రతిపత్తిని మర్చిపోయి పనిచేస్తున్నారని అన్నారు. కులం, మతం పేరుతో, ఈడీ, సీబీలను ఉపయోగించుకొని మోదీ సర్కారు రాజకీయం చేస్తోందని అన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోందని మోదీ భయపడుతున్నారని అన్నారు. అందుకే దొంగ కేసులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. అవన్నీ కోర్టులో వీగిపోతాయని చెప్పారు.

# మీ భూములు మీ ఇష్టం

## చెట్లు నరకొద్దు..!

- మార్టిగేజ్ చేశారా, అమ్ముకున్నారా? అనేది అనవసరం
- అభివృద్ధి చేసుకోవాలనుకుంటే పర్మిషన్ తీసుకోండి
- వంద ఎకరాల్లో జరిగిన నష్టాన్ని ఎలా పూడ్చాలన్నదే ప్రశ్న
- అక్కడి జంతుజాలాన్ని ఎలా సంరక్షిస్తారో చెప్పండి
- నాలుగు వారాల్లో ప్రణాళికను ఫైల్ చేయాలన్న సుప్రీం కోర్టు
- కంచ గచ్చిబౌలి భూములపై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు
- తదుపరి విచారణ మే 15న.. అప్పటి వరకు స్టేటస్ కో

వివరాలు 2లో..



ఢిల్లీ: కంచగచ్చి భూముల కేసు విచారణ సందర్భంగా ఇవాళ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మీ భూములు మీ ఇష్టం..చెట్లు నరకొద్దు 'మీ భూములు మీ ఇష్టం.. మార్టిగేజ్ చేశారా..? అమ్ముకున్నారా..? అనేది అనవసరం. భూములు అభివృద్ధి చేసేందుకు పర్యావరణ చట్టం 1996 ప్రకారం అనుమతులు తీసుకున్నారా..? లేదా..? వందల ఎకరాల్లో జరిగిన నష్టాన్ని ఎలా పూడ్చాలన్నది పాయింట్.. అక్కడి జంతు జాలాన్ని ఎలా రక్షిస్తారో చెప్పండి' అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇవాళ జస్టిస్ గవాయ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. వందెకరాల్లో కొట్టేసిన చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని గవాయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనుమతులతోనే ఆ భూముల్లో జామాయిల్ తరహా చెట్లు, పొదలను తొలగించినట్లు ప్రభుత్వం తరపు న్యాయవాది

## త్వరలో రాజకీయాల్లోకి వస్తా

- వరుసగా రెండో రోజు ఈడీ విచారణకు హాజరైన రాబర్ట్ వాద్రా
- గాంధీ కుటుంబంలో భాగం కావటం వల్లే తనను లక్ష్యంగా చేసుకున్నారని వ్యాఖ్య
- బీజేపీలో ఉండి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదన్న రాబర్ట్ వాద్రా

వివరాలు 2లో..



కన్నతల్లి, మాతృభాష, మాతృభూమిని

## ఎప్పుడూ మరవద్దు



కన్నతల్లి, మాతృభాష, మాతృభూ మిని ఎప్పుడూ మరవద్దని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని హెూటల్ దస్పల్లాలో బుధవారం (ఏప్రిల్ 16) ఆంధ్రప్రదేశ్

వివరాలు 2లో..

## ముఖ్యమంత్రి రూ. 10 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడుతున్నారు

- కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు.. స్పందించిన కేటీఆర్
- సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్న కేటీఆర్
- రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికైనా జ్ఞానోదయం కలగాలన్న కేటీఆర్



కంచ గచ్చిబౌలి భూములకు సంబయిధించి సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. 400 ఎకరాలకు సంబంధించిన భారత అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యలను స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు.పర్యావర ణాన్ని పునరుద్ధరించాలని చెప్పిన సుప్రీంకోర్టుకు కృతజ్ఞత లు తెలుపుతూ 'ఎక్స్' వేదికగా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికైనా జ్ఞానోదయం

వివరాలు 2లో..

# రూ.27 వేల కోట్ల పెట్టుబడులు



- 5,600 మెగావాట్ల హరిత ఇంధన ప్లాంట్లు
- రెండు సంస్థలతో రెడ్కో ఒప్పందం
- 2035 నాటికి 40 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి

రాష్ట్రంలో 2035 నాటికి 40 వేల మెగావాట్ల హరిత ఇంధనం(గ్రీన్ పవర్) ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ ప్రణాళిక అమలులో భాగంగా జనవరిలో క్లీన్ అండ్ గ్రీన్ పవర్ పాలసీని అందుబాటులోకి తెచ్చామన్నారు. దాంతో ప్రపంచ వ్యాప్తంగా కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నాయన్నారు. రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి సమక్షంలో రూ.27 వేల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి రెడ్కోతో ఈ-కోరెన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, జీపీఎస్ రెన్యూవబుల్స్ ఆర్యా ప్రైవేట్ లిమిటెడ్

వివరాలు 2లో..

## బలం లేకపోయినా అవిశ్వాస తీర్మానం పెట్టారు

- జీవీఎంసీ మేయర్ పై కూటమి అవిశ్వాస తీర్మానం
- మహిళను మేయర్ పీఠం నుంచి దింపేందుకు కుట్రలు చేస్తున్నారన్న గుడివాడ
- వైసీపీ కార్పొరేటర్లకు విప్ జారీ చేస్తున్నామని వెల్లడి



గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ లో తగినంత బలం లేకపోయినప్పటికీ వైసీపీ మేయర్ పై కూటమి నేతలు అవిశ్వాస తీర్మానం పెట్టారని మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్ నాథ్ మండిపడ్డారు. బీసీ మహిళను మేయర్ పీఠం నుంచి దింపేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.

వివరాలు 2లో..

## వక్ఫ్ చట్టం పిటిషన్లపై విచారణ... సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

- వక్ఫ్ సవరణ చట్టం-2025లు ఆర్టికల్ 26 నిరోధించదన్న సుప్రీంకోర్టు
- ఆర్టికల్ 26 అందరికి వర్తించే లౌకికమైన స్వభావాన్ని కలిగి ఉందని వ్యాఖ్య
- తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసిన సుప్రీంకోర్టు

వివరాలు 2లో..




## గంటా శ్రీనివాసరావుకు టీడీపీ హైకమాండ్ హెచ్చరిక

- విశాఖ నుంచి విజయవాడకు హైదరాబాద్ మీదుగా రావాల్సి వచ్చిందన్న గంటా
- అమరావతికి హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి రావడం బాధాకరమని వ్యాఖ్య
- ఇదీ విశాఖ విమాన ప్రయాణికుల దుస్థితి అని ఆవేదన

విశాఖపట్నం విమాన ప్రయాణికుల దుస్థితిపై మాజీ మంత్రి, టీడీపీ నేత గంటా శ్రీనివాసరావు చేసిన ట్వీట్ చర్చనీయాంశంగా మారింది. విమాన సర్వీసులపై గంటా చేసిన వ్యాఖ్యలు వైసీపీ చేతికి ఆయుధాన్ని అందిం చినట్టయింది. 'ఆంధ్ర to ఆంధ్ర via తెలంగాణ' అంటూ గంటా ట్వీట్ చేశారు. ఈ వ్యాఖ్యలపై టీడీపీ హైకమాండ్ సీరియస్ అయింది. ఏదైనా ఉంటే పార్టీ దృష్టికి తీసుకురావాలని... లేనిపక్షంలో విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్


వివరాలు 2లో..



## ఒక రోజు ముందే విచారణకు వస్తా ..

సిట్ కు సమాచారం పంపిన విజయసాయిరెడ్డి

- లిక్కర్ స్కామ్ లో ఆరోపణలు ఎదుర్కొంటున్న విజయసాయిరెడ్డి
- 18న విచారణకు రావాలని సిట్ అధికారుల నోటీసులు
- విచారణకు వస్తానని సమాచారం పంపిన విజయసాయి



వివరాలు 2లో..

## టోక్యోలో సీఎం రేవంత్ కు భారత రాయబారి విందు

సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రైజింగ్ బృందం జపాన్ కు చేరుకుంది. ఏప్రిల్ 16న టోక్యోలోని 100 ఏళ్ల నాటి ఇండియా హౌస్‌లో భారత రాయబారి శిబు జార్జ్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం బృందానికి విందు ఏర్పాటు చేశారు . డీఎంకే ఎంపి కనిమొళి , కాంగ్రెస్ ఎంపి కె. రఘువీర్ రెడ్డి, మాజీ మంత్రిఎంపి నెపోలియన్ , పలువురు అధికారులు ఈ విందులో పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఏప్రిల్ 22 వరకు జపాన్ లో పర్యటించనున్నారు. టోక్యో, ఒసాకా, హిరోషిమా, మౌంట్ ఫుజి ప్రాంతాల్లో సీఎం రేవంత్ బృందం పర్యటించనుంది. ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో 2025లో తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా జపాన్‌లోని



వివరాలు 2లో..

# కన్నతల్లి, మాతృభాష, మాతృభూమిని ఎప్పుడూ మరవద్దు

- మొదటి పేజి తరువాయి

మాజీ ఐజీ సీఆర్ నాయుడు ఆత్మకథ కొండమె ట్లు పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వెంకయ్యనా యుడు ముఖ్య అతిథిగా హాజరై పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఆర్ నాయుడు చాలా మందికి ఆదర్శప్రాయంగా నిలిచారని.. ఆయన రాసిన ఈ పుస్తకాన్ని మనందరం మనం మస్తకంలోకి ఎక్కించుకోవాలన్నారు. చాలా మంది ఆత్మకథ రాయమని అడిగారని.. కానీ నేను రాయను అని చెప్పానన్నారు. ఇంత తక్కువ పేజీల్లో ఆత్మకథ రాయడం గొప్ప విషయమని.. కొండమెట్లు అనే పేరు చాలా గొప్పగా ఉందని కొనియాడారు. యువతరానికి ఈ పుస్తకం చాలా అవసరమన్నారు. నాయుడు.. వ్యక్తిత్వం, కర్తృత్వం, మిత్రత్వం, నేతృత్వం చాలా మంచివని.. యువతకు ఆదర్శప్రాయమన్నారు. పుస్తకాన్ని తన భార్యకు అంకితం ఇవ్వడం అభినందనీయమన్నారు. పుస్తకం రాయడం వెనుక.. మనం సాధించిన విజయాల వెనుక ఉన్న కష్టాలు, ప్రణాళికలు తరువాతి తరానికి అందించడమేనన్నారు.- నేను పదవి విరమణ చేశాను గానీ పెదవి విరమణ చేయలేదని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సమయపాలన, అంకితభావం, నిబద్ధత మనల్ని ఉన్నత స్థానానికి తీసుకెళ్తాయని పేర్కొన్నారు. దేశ పోలీసు వ్యవస్థ బాగుందంటే కొందరు అధికారుల నిజాయతీ అని అన్నారు. దేశభక్తి అంటే ఎవరి పని వాళ్ళు సక్రమంగా చేయడమేనని.. అలా చేస్తే
దేశం మరింత వేగంగా ముందుకు వెళ్తామన్నారు. టెక్నాలజీ పెరిగేకొద్దీ భయంకర పరిస్థితులు వస్తాయేమో అనే నా ఆందోళన అని.. సోషల్ మీడియాను స్వేచ్ఛ పేరిట దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఫోన్ల వల్ల- పిల్లలు, పెద్దలు.. కలిసి సమయం గడపడం లేదని.. పిల్లల్ని గ్యాడ్జెట్స్?కి బానిస అవకుండా చూడాలని సూచించారు.

# టోక్యోలో సీఎం రేవంత్ కు భారత రాయబారి విందు

- మొదటి పేజి తరువాయి

ప్రముఖ కంపెనీలు, పారిశ్రామికవేత్తలతో సమావేశాలు నిర్వహించి.. రాష్ట్రంలో పెట్టుబడులు, సాంకేతిక సహకారంపై చర్చలు జరపనున్నారు. బుధవారం నారిటా ఎయిర్‌పోర్ట్‌లో రేవంత్ టీం సభ్యులు దిగుతారు.
తొలిరోజు భారత రాయబారితో సమావేశం అవుతారు. 17న ఉదయం సోనీ గ్రూప్, జెట్రో, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్‌తో సమావేశమవుతారు. సాయంత్రం తోషిబా ఫ్యాక్టరీని సందర్శిస్తారు. 18న టోక్యోలో గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు. అనంతరం టోక్యో గవర్నర్‌తో భేటీ అవుతారు. టయోటా, ఐసిన్, ఎన్టీటీ సీఈవోలతో చర్చలు జరుపుతారు. సుమిదా రివర్ ఫ్రంట్‌ను కూడా సందర్శిస్తారు. 19న మౌంట్ ఫుజి, అరకురయామా పార్క్‌లను సందర్శించి, ఒసాకాకు బయల్దేరుతారు. 20న కిటాక్యూషు మేయర్‌తో సమావేశమవుతారు.
ఎకో టౌన్ ప్రాజెక్టుపై చర్చలు జరుపుతారు. మురసాకి రివర్ మ్యూజియం, ఎన్విరాన్‌మెంట్ మ్యూజియంను సందర్శిస్తారు. 21న ఒసాకా వరల్డ్ ఎక్స్?పోలో సీఎం రేవంత్?రెడ్డి తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించి.. బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. తరువాత ఒసాకా రివర్ ఫ్రంట్ ను సందర్శిస్తారు. 22న వైస్ గవర్నర్, అసెంబ్లీ చైర్మన్‌తో భేటీ అవుతారు. పర్యటన అనంతరం కాన్సాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి బయల్దేరి 23న ఉదయం సీఎం బృందం హైదరాబాద్ చేరుకుంటుంది.

# వక్ఫ్ చట్టం పిటిషన్లపై విచారణ... సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

వక్ఫ్ సవరణ చట్టం-2025ను ఆర్టికల్ 26 నిరోధించదని, ఆ రాజ్యాంగ నిబంధన సార్వత్రికమైందని సుప్రీంకోర్టు పేర్కొంది. అందరికీ వర్తించే ఈ నిబంధన లౌకిక స్వభావాన్ని కలిగి ఉందని తెలిపింది. వక్ఫ్ సవరణ చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం ఈ పిటిషన్లను విచారించింది. వందల ఏళ్ల నాటి ఆస్తులకు పత్రాలు ఎక్కడి నుంచి వస్తాయని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. వక్ఫ చట్టంపై నిరసనల సందర్భంగా హింస చోటు
చేసుకోవడం బాధాకరమని వ్యాఖ్యానించింది. పిటిషనర్ల తరఫున కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ, న్యాయవాది హుజేఫా అహ్మదీ సుప్రీంకోర్టులో వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా వాదనలు వినిపించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ వక్ఫ్ బిల్లుపై విస్తృత చర్చ జరిపిందని కేంద్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అనంతరం కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది.

# రూ.27 వేల కోట్ల పెట్టుబడులు

- మొదటి పేజి తరువాయి

సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. ఈ సందర్భంగా భట్టి మాట్లాడారు. "సుమారు 5,600 మెగావాట్ల హరిత ఇంధన ప్లాంట్ల ఏర్పాటుకు ఈ రెండు కంపెనీలు ఒప్పందం చేసుకున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల దావోస్ పర్యటనకు వెళ్లినప్పుడు సన్ పెట్రో అనే కంపెనీ 3,400 మెగావాట్ల సామర్థ్యంతో పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి రూ.20వేల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ఒప్పందం చేసుకుంది. అలాగే మేఘా కంపెనీ రూ.7,500 కోట్ల పెట్టుబడులతో రూ.1,500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ముందుకు వచ్చింది. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగి 17,162 మెగావాట్లకు చేరినా కోతలు లేకుండా సరఫరా చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ సంస్థల సర్వేల ప్రకారం రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 2035 నాటికి 31,809 మెగావాట్లకు పెరగనుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రాన్ని కాలుష్యానికి దూరంగా ఉంచాలనే సంకల్పంతో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులపై దృష్టి సారించాం. సరళమైన నిబంధనలతో అనేక కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నాయి. తాజాగా ఒప్పందం చేసుకున్న కంపెనీలు ప్రణాళికను రూపొందించుకొని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తిచేయాలి" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీపీఎస్ రెన్యూవబుల్స్ ఆర్యా ఎండీ దీపక్ అగర్వాల్, ఈ-కోరెన్ ఎనర్జీ సీఎండీ ప్రసాద్ యెర్నేని, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ జీఎం మజుందార్, రాష్ట్ర ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణభాస్కర్, దక్షిణ డిస్కం సీఎండీ ముషారఫ్, రెడ్కో ఎండీ అనిల తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రూ. 10 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడుతున్నారు

- మొదటి పేజి తరువాయి

కలుగుతుందని ఆశిస్తున్నానని పేర్కొన్నా రు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 10 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడుతు న్నారని ఆరోపించారు.కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. అనుమతి లేకుండా చెట్లు కొట్టివేసినట్లు తేలితే ప్రభుత్వ ప్రధాన కాందని తీవ్రంగా హెచ్చరించింది. చెట్లు కొట్టివేసే ముందు అనుమతి ఉందా, లేదా అనేది కీలకమని పేర్కొంది.

# మీరు సాయం చేస్తే.. పుంజుకుంటాం

ఆంధ్రప్రదేశ్‌కు సొంతంగా వచ్చే ఆదాయం కంటే అప్పులపై చెల్లించాల్సిన వడ్డీలు, పెన్షన్లు, జీతాలకు ఖర్చు చేసే మొత్తం ఎక్కువగా ఉంటోందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల విధ్వంసం, ఆర్థిక క్రమశిక్షణ కొరవడడం, ఆదాయ వృద్ధిపై దృష్టి పెట్టలేకపోవడం రాష్ట్రానికి భారీ నష్టం కలిగించిందని చెప్పారు. 'మేము నిలబడేందుకు, ముందడుగు వేసేందుకు ఈరోజు మీరు సాయం చేయండి.. రేపటికి పుంజుకుంటాం.. మాకున్న బలంతో అనూహ్య విజయాలు సాధిస్తాం.. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో మా వంతు పాత్ర పోషిస్తాం. దేశ నిర్మాణంలో ముఖ్య రాష్ట్రంగా నిలుస్తాం' అని విశ్వాసం వెలిబుచ్చారు. 'రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవండి.. ఏపీలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకుని కేంద్రం అదనపు కేటాయింపులు చేసేలా సిఫారసు చేయండి' విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా బుధవారం సచివాలయానికి వచ్చిన 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగడియా, సభ్యులకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఎదురెళ్లి స్వాగతం పలికారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు తదితర అంశాలపై ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా వివరించారు. స్వర్ణాంధ్ర 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పాలసీలను తెలియజేయడంతోపాటు.. రాజధానిపై ఆలోచనలను వీడియో ద్వారా ప్రదర్శించారు. రాష్ట్ర విభజన ప్రభావం, ఆర్థిక సవాళు ,, 2014-19 మధ్య సాధించిన ప్రగతి, వైకాపా ప్రభుత్వ హయాంలో ఆర్థిక విధ్వంసం, 10 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో తీసుకున్న చర్యలు తదితర అంశాలపై ప్రజంటేషన్ ఇచ్చారు. 'వికసిత్ భారత్ సాధనలో రాష్ట్రాలదే ముఖ్యపాత్ర. ప్రస్తుతం ఉన్న 41 శాతం నుంచి 50 శాతానికి వర్టికల్ డెవల్యూషన్ వాటా పెంచాలి' అని కోరారు.

### స్వర్ణాంధ్రతో.. హెల్తీ.. వెల్తీ.. హ్యాపీ

'ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ ప్రధాన ఆదాయ వనరు. విభజన తర్వాత హైదరాబాద్ ఆదాయాన్ని ఏపీ కోల్పోయింది. విభజనతో జాతీయస్థాయి సంస్థలు, విద్య-వైద్య సంస్థలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ తయారైంది. 2024 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టే నాటికి రాష్ట్ర మొత్తం రుణాలు రూ.9.74 లక్షల కోట్లు.. వీటికి తోడు వైకాపా సర్కారు చెల్లించకుండా వదిలేసిన బకాయిలు రూ.1.35 లక్షల కోట్లు.. అప్పుల కోసం తహసీల్దారు కార్యాలయాలతోపాటు.. రాబోయే 25 ఏళ్లలో మద్యంపై వచ్చే ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టారు. మేం అధికారం చేపట్టగానే గత వైకాపా సర్కారు మిగిల్చిన రూ.24,811 కోట్ల బకాయిలు చెల్లించాం. నిలిచిపోయిన 93 కేంద్ర పథకాల్లో 72 తిరిగి ప్రారంభించాం. ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడి హెల్తీ, వెల్తీ, హ్యాపీ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యం. స్వర్ణాంధ్ర-2047 విజన్‌తో పది సూత్రాల ప్రణాళిక అమలు చేస్తున్నాం. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా అట్టడుగున ఉన్న 20% పేదలను 10% సంపన్నులు ఆదుకునేలా పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం.

### అమరావతికి ఇంకా రూ.47,000 కోట్లు అవసరం

2028-29 నాటికి జీఎస్‌డీపీ రూ.29.29 లక్షల కోట్లకు చేరాలంటే రాష్ట్రానికి రూ.40 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాలి.
అమరావతిలో మౌలిక సౌకర్యాల కల్పన. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు రూ.77,249 కోట్లు అవసరం కాగా.. ప్రపంచబ్యాంకు, హడ్కో, కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంక్‌ల నుంచి రూ.31,000 కోట్లు సమకూరాయి. ఇంకా రూ.47,000 కోట్లు కావాలి.
పట్టణ, స్థానిక సంస్థల్లో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, రహదారులు, రవాణా, వీధిదీపాలు, మురుగు పారుదల వ్యవస్థలకు రూ.19,781 కోట్లు.. పంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులకు రూ.62,516 కోట్లు,.. 2026-2031 మధ్య తలెత్తే ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు రూ.16,181 కోట్లు అవసరం.
అరవింద్ పనగడియాకు స్వాగతం పలికి సచివాలయంలోకి తీసుకెళ్తున్న సీఎం చంద్రబాబు

### పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి

'పదహారో ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగడియా ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి. ఆయన దేశానికి చేసే సేవలు ఎంతో విలువైనవి.
ఆయన నీతిఆయోగ్‌లో పనిచేసిన సమయంలోనూ పోలవరం ప్రాజెక్టును ఏపీకి అప్పగించారు' అని చంద్రబాబు ప్రశంసించారు. 'వచ్చే పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేస్తాం. ప్రారంభోత్సవానికి మీరు కూడా రావాలని కోరుతున్నా' అని పనగడియాను కోరారు.

### వాట్సప్ గవర్నెన్స్ అద్భుతం.. మోదీకి చెప్పారా?
### ఆర్థిక సంఘం ఛైర్మన్, సభ్యుల ప్రశంస

వాట్సప్ ద్వారా పౌరులకు అందిస్తున్న సేవలను ఆర్థికసంఘం ఛైర్మన్, సభ్యులు ప్రశంసించారు. వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లారా? అని ఆరా తీయగా.. వచ్చే నెలలో ప్రధాని మోదీతో భేటీ సందర్భంగా ఈ ప్రాజెక్టుపై వివరాలిస్తామని చంద్రబాబు వివరించారు. 'ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే అవసరం లేకుండా వాట్సప్ ద్వారా సేవలు పొందే పరిస్థితి తెస్తున్నాం. రాబోయే రోజుల్లో 1,000 సేవలు అందిస్తాం' అని చంద్రబాబు చెప్పారు.

### చంద్రబాబు విజన్‌తోనే హైదరాబాద్ అభివృద్ధి
### అన్నె జార్జ్ మాథ్యూ

30 ఏళ్ల కిందట తాను హైదరాబాద్ వెళ్లిన నాటితో పోలిస్తే.. ఇప్పుడు ఆ నగరం ఎంతో అభివృద్ధి చెందిందని ఆర్థిక సంఘం సభ్యురాలు అన్నె జార్జ్ మాథ్యూ చెప్పారు. ఇదంతా చంద్రబాబు విజన్‌తోనే సాధ్యమైందని కొనియాడారు. అమరావతిని కూడా అదే స్థాయిలో చంద్రబాబు అభివృద్ధి చేస్తారనే నమ్మకం తమకు ఉందని చెప్పారు.

# మీ భూములు మీ ఇష్టం.. చెట్లు నరకొద్దు

- మొదటి పేజి తరువాయి

అభిషేక్ మను సింఘ్వి కోర్టుకు తెలిపారు. తాము వీడియోలు చూసి గందరగోళానికి గురయ్యామని, పర్యావరణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని జస్టిస్ గవాయ్ కామెంట్ చేశారు. తెలంగాణ లో వాల్టా చట్టం అమలులో ఉందని, దాని ప్రకారం స్వయం అనుమతులుగా ప్రభుత్వం వ్యవహరించిందని అమికస్ క్యూరీ ధర్మాసనానికి వివరించారు. సెల్ఫ్ సర్టిఫికేషన్ చేసుకొని అన్నింటికీ మినహాయింపులు ఇచ్చుకున్నారన,ఇ ఇది సుప్రీం కోర్టు తీర్పునకు విరుద్ధమని పేర్కొన్నారు. ఈ అంశాలపై స్పందించిన జస్టిస్ గవాయ్.. చెట్ల నరికివేతను సమర్ధించుకోవద్దని, వాటి పునరుద్ధరణపై ప్రణాళికతో రావాలని సూచించింది. జరిగిన నష్టాన్ని ఎలా పూడ్చుతారన్న అంశంపై నాలుగు వారాల్లో ప్రణాళికతో రావాలని ఆదేశించింది. తదుపరి విచారణను మే 15కు వాయిదా వేసింది. అప్పటి వరకు యథాతథ స్థితి(స్టేటస్ కో) కొనసాగించాలని సూచించింది.

### ఒక రోజు ముందే విచారణకు వస్తా ..

వైసీపీ హయాంలో భారీ లిక్కర్ స్కామ్ జరిగిందంటూ కూటమి నేతలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై కేసు కూడా నమోద యింది. మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కూడా ఈ కేసులో ఆరోపణ లు ఎదుర్కొంటున్నారు. విచారణకు హాజరు కావాలంటూ విజయసాయికి ఏపీ సిట్ నోటీసులు పంపింది. ఈ నెల 18న విచారణకు హాజరు కావాలంటూ విజయసాయికి సిట్ అధికారులు నోటీసులు పంపారు. అయితే, ఒక రోజు ముందుగానే అంటే రేపు విచారణకు విజయసాయి హాజరుకాబోతున్నారు. ఈ మేరకు సిట్ అధికారులకు విజయసాయి సమాచారం అందించారు. 17న విచారణకు హాజరవుతానని సమాచారం పంపారు. 18న తనకు ఇప్పటికే నిర్ణయించిన కార్యక్రమం ఉందని... అందువల్ల రేపు విచారణకు వస్తానని తెలిపారు. విజయసాయి విన్నపానికి సిట్ అధికారులు ఓకే చెప్పారు. రేపు విచారణకు రావాలని ఆయనకు సిట్ అధికారులు సమాచారం పంపారు.

# గంటా శ్రీనివాసరావుకు టీడీపీ హైకమాండ్ హెచ్చరిక

నాయుడు కూడా మనవారే కదా... ఆయనకు ఫోన్ చేయవచ్చు కదా అని ప్రశ్నించింది. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని హితవు పలికింది.

### గంటా చేసిన ట్వీట్ ఇదే:

"ఆంధ్ర to ఆంధ్ర via తెలంగాణ.
ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖ నుంచి ఆంధ్రప్రదేశ్ పరిపాలన రాజధాని అమరావతికి చేరాలంటే తెలంగాణ రాజధాని హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి రావడం బాధాకరం.
ఉదయం 8 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టుకు వచ్చిన నేను... విమానంలో హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు చేరి అక్కడి నుంచి విజయవాడ విమానం క్యాచ్ చేసి గన్నవరం ఎయిర్ పోర్టులో దిగేసరికి మధ్యాహ్నం 1 గంట అయ్యింది.గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో సాయంత్రం సమావేశం కావడానికి విశాఖ నుంచి బయలుదేరిన సీఐఐ, ఫిక్కీ వంటి ట్రేడ్ ప్రతినిధులు కూడా
నాలానే హైదరాబాద్ మీదుగా విజయవాడ చేరారు. విశాఖ - విజయవాడ మధ్య ఉదయం వేళల్లో నడిచే రెండు విమానాలు రద్దు చేయడంతో ఈ పరిస్థితి వచ్చింది. దురదృష్టవశాత్తు ఈరోజు మంగళవారం కావడంతో వందేభారత్ రైలు కూడా లేకపోవడంతో రెండు విమానాలు మారి విజయవాడ చేరాల్సి వచ్చింది. ఇదీ విశాఖ విమాన ప్రయాణీకుల దుస్థితి" అని గంటా ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ పై హైకమాండ్ సీరియస్ అయింది.

# బలం లేకపోయినా అవిశ్వాస తీర్మానం పెట్టారు

- మొదటి పేజి తరువాయి

వైసీపీ కార్పొరేటర్లపై గత నెల రోజుల నుంచి బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని చెప్పారు. వైసీపీ కార్పొరేటర్లకు విప్ జారీ చేస్తున్నామని... ఈ నెల 19న జరిగే అవిశ్వాస తీర్మానంలో వైసీపీ కార్పొరేటర్లు పాల్గొనకూడదని అమర్ నాథ్ తెలిపారు. అవిశ్వాస తీర్మానం వీగిపోయేందుకు అవసరమైనంత బలం తమకు ఉందని చెప్పారు. వైస్రాయ్ హోటల్ తరహా రాజకీయాలకు సీఎం చంద్రబాబు ఇప్పటికైనా ముగింపు పలకాలని సూచించారు. విశాఖ మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ... మహిళల మీద ఉన్న గౌరవంతో మేయర్ గా జగన్ తనకు అవకాశం కల్పించారని చెప్పారు. యాదవులకు జగన్ పెద్ద పీట వేశారని... యాదవుల కోరిక మేరకు భవన నిర్మాణం కోసం 50 సెంట్ల స్థలాన్ని కేటాయించారని తెలిపారు. యాదవ వర్గానికి చెందిన మహిళను పదవి నుంచి దించేయాలని చూడటం సమంజసం కాదని చెప్పారు.

# త్వరలో రాజకీయాల్లోకి వస్తా

త్వరలో తాను రాజకీయా ల్లోకి వస్తానని రాబర్ట్ వాద్రా స్పష్టం చేశారు. హర్యానా భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణను ఎదుర్కొంటున్నారు. వరుసగా రెండో రోజు ఈడీ అధికారుల ఎదుట
విచారణకు హాజరైన అనంత రం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గాంధీ కుటుంబంలో భాగం కావడం వల్లే తనను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు.ప్రజల కోసం నిత్యం పోరాడే గాంధీ కుటుంబంలో తాను భాగమని అన్నారు. దాని కారణంగానే తనను, తన కుటుంబాన్ని బీజేపీ లక్ష్యంగా చేసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కూడా ఛార్జ్‌షీట్ దాఖలు చేశారని గుర్తు చేశారు. బీజేపీ తమను ఎంతగా ఇబ్బంది పెడితే అంతలా తాము బలపడతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
ఎదురయ్యే ప్రతి సవాలును ఎదుర్కొని ముందుకు సాగుతామని వాద్రా అన్నారు. ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం సరికాదని హితవు పలికారు. ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపే వారిపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రభుత్వ రంగ సంస్థలను దుర్వినియోగం చేస్తే, ఆ సంస్థలను ప్రజలు విశ్వసించరని ఆయన అభిప్రాయపడ్డారు. తాను బీజేపీలో ఉండి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని వ్యాఖ్యానించారు. ప్రజలు తనతో ఉన్నారని, త్వరలో రాజకీయాల్లోకి రావాలనుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేసులో హర్యానా ప్రభుత్వం తనకు క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. విచారణలో భాగంగా ఈడీ ఇప్పుడు అడుగుతున్న ప్రశ్నలకు తాను 2019లోనే సమాధానం ఇచ్చానని తెలిపారు. మళ్లీ ఇప్పుడు అవే ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు.

## శక్తి మొబైల్ యాప్ పై అవగాహన

- శక్తి యాప్ ప్రతీ మహిళలకు ఒక రక్షణ కవచంగా నిలుస్తుంధి
- వన్ టౌన్ సి.ఐ., జీడి బాబు



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 16 :** విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, మహిళలకు రక్షణ కల్పించే ఉద్దేశంతో శక్తి యాప్ గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి విశేష కార్యక్రమం చేపట్టబడింది. ఈ సందర్భంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జీడి బాబు మాట్లాడుతూ, ప్రతి మహిళ తన మొబైల్ ఫోన్లో శక్తి యాప్ను ఇన్స్టాల్ చేసుకుంటే ఎమర్జెన్సీ పరిస్థితుల్లో తక్షణమే పోలీసుల సహాయం అందించేలా ఇది ఉపయోగపడుతుంది, అని తెలియజేశారు. శక్తి యాప్ను గూగుల్ ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ లో అందుబాటులో ఉంచినట్లు తెలియజేస్తూ, అన్ని వయస్సుల మహిళలు దీనిని డౌన్లోడ్ చేసుకుని తమ భద్రత కోసం ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ యాప్ ద్వారా అత్యవసర సమయంలో ఒక క్లిక్ తో సమీపంలోని పోలీస్ కంట్రోల్ రూంకి సమాచారం చేరుతుంది. ఇది మహిళలకు ఒక రక్షణ కవచంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలు పై అవగాహనా సదస్సు

- విద్యార్థులు బైక్ పై హెల్మెట్లు కచ్చితంగా వాడండి రూరల్ సీఐ రేవతమ్మ




**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 16 :** మాకవరపాలెం లోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీ ల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం రూరల్ సీఐ రేవతమ్మ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కచ్చితంగా ట్రాఫిక్ నియమ నిబంధనల ను పాటించాలని ముఖ్యంగా వాహన చోదకులు హెల్మెట్ వాడాలని హెల్మెట్ వాడకం వల్ల విద్యార్థుల రక్షణ కావ చంగా నిలుస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ దామోదర్ నాయుడు కాలేజీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 76 ను పునరుద్ధరించాలి

- డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, (వెంకటేష్),ఏప్రిల్ 16,** జీవో నెంబర్ 76 ఇండ్ల క్రమబద్ధీకరణ జీవోనుపునరుద్ధరించాలని, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుదవారం ఇల్లందు డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. టి యూ సి ఐ యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న పాల్గొని మాట్లాడుతూ. సింగరేణి ప్రాంతాలలో
ఇళ్ల పట్టాలు గానీ రిజిస్ట్రేషన్, లేని పరిస్థితి నుండి గత ప్రభుత్వం జీవో నెంబర్ 76 ద్వారా ఇల్లందు పట్టణంలోని ఇండ్ల యజమానులు ఆన్లైన్ చేసుకొని కొంతమంది పట్టాలు పొందినారు. ఇంకా మిగిలిపోయిన వారు చాలామంది
డిడీలు కట్టి ఉన్నారు. వారికి కనబబద్ధీకరణ పట్టాలు తీసుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. జిల్లా అధికారులు ఎమ్మెల్యే గారు జోక్యం చేసుకొని 76 జీవో కి దరఖాస్తు చేసుకున్న వారందరికీ రెవెన్యూ వారి ద్వారా ఇళ్ల పట్టాలు, ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా జిల్లా మంత్రుల ద్వారా ముఖ్యమంత్రి తో మాట్లాడి, జీవో 76ను పునరుద్ధరించే విధంగ చూడాలని వారు కోరారు.
ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకులు, ఎస్ డి రంజాన్, వేముల గురునాథం కొత్తపల్లి రఘు టి యు సి ఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొన్నారుద

## అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 16.** వలిగొండ మండలం లింగరాజు పల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ గోదా ధనమ్మ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రతి ఒక్కరు అంగన్వాడి టీచర్లు అందించే సూచనలు సలహాలు కచ్చితంగా పాటించాలని ఆమె కోరారు అదేవిధంగా గర్భిణీ సమయంలో ఏ ఎన్సి పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు అదేవిధంగా ఐరన్ కాలుష్యం సంబంధించిన ట్యాబ్లెట్లు కచ్చితంగా వాడాలని ధనమ్మ కోరారు ఇంకా పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ టీచర్ ఆయా గ్రామాల టీచర్లు పాల్గొన్నారు

# సింగరేణి విశ్వవ్యాప్త విస్తరణకు నైనీ గని తొలిమెట్టు.

- ప్రజా పాలనలో ఇతర రాష్ట్రాలకు సింగరేణి విస్తరణ
- ఒడిశా లో సింగరేణి గని ఏర్పాటు..
- యావత్తు తెలంగాణకే గర్వకారణం.
- 13 దశాబ్దాల సింగరేణి చరిత్రలో నైనీ గని ప్రారంభం ఒక సువర్ణాధ్యాయం.
- ఒడిశా లో నైనీ గనిని వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామంత్రి భట్టి విక్రమార్కమల్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 16,** సింగరేణి సంస్థ తన 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించుకోవడం ఒక సువర్ణ అధ్యాయమని, ఒడిశా రాష్ట్రంలో నైనీ గని ప్రారంభంతో సింగరేణి తన విశ్వవ్యాప్త విస్తరణకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు పేర్కొన్నారు. బుధవారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ నుంచి ఆయన ఒడిశా రాష్ట్రంలో సింగరేణి చేపట్టిన నైనీ బొగ్గు బ్లాక్ ను వర్చువల్ గా ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒడిశాలో గని ప్రారంభించడం సింగరేణి సంస్థ కే కాకుండా యావత్తు తెలంగాణ రాష్ట్రానికి ఒక ఆనందకరమైన సందర్భం అన్నారు. ఈ బొగ్గు బ్లాక్ను సింగరేణి కి కేటాయించి తొమ్మిది ఏళ్ళు అయినప్పటికీ వివిధ రకాల అనుమతులు అందడంలో జాప్యం వల్ల ప్రారంభానికి నోచుకోలేదన్నారు. ఏడాది క్రితం ప్రజా ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, తాను కేంద్ర బొగ్గు శాఖ మంత్రిని పలుమార్లు కలిసి పూర్తి అనుమతులకు సానుకూలత సాధించామన్నారు. ప్రభుత్వం చూపిన ప్రత్యేక చొరవ వల్లే ఏడాదిలోనే దీనిని ప్రారంభించు కోవడం ప్రజా ప్రభుత్వానికి సింగరేణి అభివృద్ధిపై ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందని పేర్కొన్నారు.
నేడు ఒడిశాలో ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకు సింగరేణి విస్తరణలో ఒక తొలి అడుగు గా ఆయన అభివర్ణించారు. ఇక్కడి నుండి ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు కూడా సింగరేణి విస్తరిస్తుందన్నారు. త్వరలో సింగరేణి గ్లోబల్ కంపెనీగా రూపుదిద్దుకోనుందని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా నైనీ గని ప్రారంభానికి సహకరించిన కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డికి, ఒడిశా ప్రాంతానికి చెందిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఒడిశా రాష్ట్ర ముఖ్య మంత్రి మోహన్ చరణ్ మాఝీకి, స్థానిక ఎమ్మెల్యే అగస్టీ బెహరా, ఇతర ప్రజాప్రతినిధులకు తన ధన్యవాదాలు తెలిపారు.

**అంగూల్ అభివృద్ధి కి పూర్తి కృషి...**

గత ఏడాది జులైలో తన ఒడిశా పర్యటన సందర్భంగా అంగూల్ ప్రాంత అభివృద్ధికి తాను ఇచ్చిన ప్రతీ హామీని త్వరలోనే సింగరేణి సంస్థ అమలు జరుపుతుందని, ఆ ప్రాంత సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ అని, కేవలం వాణిజ్యం కోసం పనిచేసే కంపెనీ కాదని, సామాజిక స్పృహతో ఇక్కడ కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చారు.
అంగూల్ ప్రాంత ప్రజల ఉపాధి అవకాశాలు మరింతగా మెరుగుపరచడం కోసం 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని కూడా నైనీ కి సమీపంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించిన స్థల సేకరణకు ఒడిశా ప్రభుత్వం సహకరించాల్సిందిగా కోరారు. ఇతర రాష్ట్రంలో తొలిసారిగా బొగ్గు తవ్వకం ప్రారంభించిన సింగరేణి, ఈ గనిని ఆదర్శప్రాయంగా నిర్వహించాలని కోరారు.
తెలంగాణ ప్రజలందరి తరఫున, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి తరఫున ఒడిశా రాష్ట్ర యావత్ ప్రజానీకానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ సందీప్ కుమార్ సుల్తానియా ఒడిశాలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఒక చరిత్రాత్మక సందర్భమని, ఇది సింగరేణి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.

నైనీ బొగ్గు గని వద్ద జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ అగస్తి బెహరా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ తమ ప్రాంతంలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ గనికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అంగూల్ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తమ రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి, సింగరేణి సీఎండీకి తన శుభాకాంక్షలు తెలియజేశారు.
నైనీ నుంచి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన సింగరేణి సంస్థ సీఎండీ శ్రీ ఎన్ బలరామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు చూపిన ప్రత్యేక చొరవ, సహకారం వలన నైనీ బొగ్గు బ్లాక్ ను ఈ రోజు ప్రారంభించుకో గలిగామన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గ నిర్దేశంలో థర్మల్ పవర్ ప్లాంట్ను కూడా ప్రారంభిస్తామని, మరిన్ని అభివృద్ధి, విస్తరణ కార్యక్రమాలను విజయవంతంగా చేపడతామన్నారు.
కార్యక్రమంలో ప్రజా భవన్ నుంచి ట్రాన్స్ కో సీఎండీ శ్రీ కృష్ణ భాస్కర్, ఓఎస్డీ శ్రీ సురేందర్ రెడ్డి, సింగరేణి ఈడీ(కోల్ మూమెంట్) శ్రీ ఎస్డి.ఎం.సుభానీ పాల్గొనగా.. నైనీ నుంచిసంస్థ డైరెక్టర్లు శ్రీ ఎల్వీ సూర్యనారాయణ, శ్రీ కె.వెంకటేశ్వర్లు, నైనీ జీఎం శ్రీ టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సాగర్ బ్యారేజ్ నుండి నీరు విడుదల.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 16,** జిల్లా లో త్రాగు నీటికి సరఫరాకు ఇబ్బంది లేకుండా సమ్మక్క సాగర్ బ్యారేజ్ నుండి నీరు విడుదల. రానున్న రోజుల్లో జిల్లా వాసులకు త్రాగు నీటి కి ఇబ్బంది రాకుండా ఉండేందుకు నిరంతర పర్యవేక్షణ తో మిషన్ భగీరథ మరియు ఇరిగేషన్ అధికారుల సమన్వయతో మంగళవారం తుపాకుల గూడెం సమ్మక్క సాగర్ బ్యారేజ్ నుండి అధికారులు 300 క్యూసెక్కుల నీటి ని దిగువకు విడుదల చేయడం జరిగిందని, ఏప్రిల్, మే నెలలో త్రాగు నీటికి ఇబ్బంది తలత్తకుండా ముందస్తు చర్యలలో భాగంగా నీటిని విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన లో తెలిపారు.

# డంపింగ్ యార్డ్ ను తరలించి గోదావరి పవిత్రతను కాపాడాలి...!


- ఏంబి నర్సారెడ్డి సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు
- సిపిఐఎం ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్థానిక సమస్యల సర్వే......!

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 16,** ఊరిలో సేకరించిన చెత్త మొత్తం తీసుకువచ్చి గోదావరి ఒడ్డున వేయడంతో గోదారి నీరు కలుషితమై హానికరంగా తయారవుతుందని పంచాయతీ అధికారులు వెంటనే డంపింగ్ యార్డ్ ను గోదారి కరకట్ట వద్ద నుండి తరలించి నదీ పవిత్రతను కాపాడడంతో పాటు ప్రజారోగ్యాన్ని కాపాడాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పట్టణంలో నివాస ప్రాంతాలలో స్థానిక సమస్యలపై పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్థానిక సంస్థల సర్వే బుధవారం ఒకటో వార్డు రామాలయం ఏరియా ప్రాంతంలో కొనసాగింది ఈ సందర్భంగా పలు స్థానిక సమస్యలను స్థానిక సమస్యలను సిపిఐ బృందం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ దక్షిణ అయోధ్యగా పిలవబడుతున్న భద్రాచల సీతారాముల దేవాలయం దాని పరిసర ప్రాంతాల లో ఉన్న ప్రజలు రాత్రులు నిద్రపోయే పరిస్థితి కూడా లేదని విపరీతమైన పొగతో వేసుకున్న ఇల్లు మొత్తం కూడా పొగతో నిండిపోయి ఊపిరి ఆడక ఊపిరితిత్తులు పాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో నివసించే కొంతమందికి క్యాన్సర్ కూడా వచ్చినదని ఊళ్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు అన్నిటిని కాల్చడం వల్ల క్యాన్సర్ కారకాలు ఎక్కువ అవుతున్నాయని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించు కోవడంలేదని విమర్శించారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి సుందరయ్య నగర్ లో ఏర్పాటు చేసిన అధునాతనమైన డంపింగ్ యార్డ్ ను నిర్మించి తడి చెత్తను పొడి చెత్తను వేరుచేసి వాటిని ఫైరింగ్ పిల్స్ గా మారుస్తున్నామని చెప్పినప్పటికీ అది పూర్తిస్థాయి లో అమలు కానందువలన ఇప్పటికీ రామాలయ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ఒకటి, రెండు, మూడు, నాలుగు, వార్డుల ప్రజలు విపరీతమైన బాధలు పడుతున్నారని అన్నారు. గ్రామపంచాయతీకి ఇన్చార్జిగా ఉన్నటువంటి, పిఓ , దీనిపై దృష్టి సారించి గోదావరి నదిలో రామాలయ పరిసరాలలో భద్రాచలంలోని వ్యర్థ పదార్థాలు అన్ని వేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా భద్రాచలంలోనీ మురుగు నీరు యాత్రికులు స్నానాలు చేసే రేవు వద్ద కలవడంతో ఎంతో భక్తి భావంతో వచ్చే యాత్రికులు మురుగునీటి లో స్నానాలు ఆచరించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని నర్సారెడ్డి అన్నారు. వెంటనే ఆ డ్రైనేజీ వాటర్ ని కిందకి మళ్ళించాలని గోదావరి నీటిలో కలవ కుండ చర్యలు తీసుకోవాలని లేకపోతే స్థానిక ప్రజలను సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరా టా లు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ధనకొండ రాఘవయ్య ,శాఖ కార్యదర్శి ,ఆది, వెంకన్న,పోసి స్థానిక ప్రజలు పాల్గొన్నారు



## మహిళలను మార్కెట్ సరుకుగా చేస్తున్న ప్రభుత్వాలు.

- తెలంగాణలో జరిగే అందాల పోటీలను రద్దు చేయాలి.
- 72 వ అందాల పోటీలను వ్యతిరేకిద్దాం.
- అందం అంటే బాహ్య సౌందర్యమా, అంతర్సౌందర్యమా
- పి ఓ డబ్ల్యు,పి వై ఎల్ డిమాండ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 16,** మే 7 నుండి మే 31 వరకు హైదరాబాద్ లో జరిగే 72వ ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలని పిఓడబ్ల్యు పాల్వంచ డివిజన్ కార్యదర్శి టీ దుర్గ,పి వై ఎల్ జిల్లా కార్యదర్శి కొర్సా రామకృష్ణ డిమాండ్ చేశారు. ప్రగతిశీల మహిళా సంఘం,ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో వచ్చేనెల 7 నుండి 30 వ తారీకు వరకు జరిగే అందాల పోటీలను రద్దు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం నాడు ములకలపల్లి మండల తాసిల్దార్ జి పుల్లారావు కి అందాల పోటీలను రద్దు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు టీ దుర్గ,కోర్సా రామకృష్ణ మాట్లాడుతూ. అందాల పోటీలు మహిళా సాధికారతకు సంకేతం కాదు.ప్రభుత్వం నిర్వహించరాదు.మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే మిస్ వరల్డ్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి అనే డిమాండ్ చేస్తూ అందాల పోటీల పేరుతోటి ఆడపిల్లలను వ్యాపార వస్తువుగా మార్చి కార్పొరేట్ కంపెనీలు తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిని ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం సిగ్గుమాలిన చర్య అన్నారు.అందాల పోటీలు నిర్వహిస్తే తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందని గొప్పలు చెప్పుకోవడం అవివేకానికి నిదర్శనమని అన్నారు. అందాల పోటీలు నిర్వహిస్తే తెలంగాణకు బ్రాండ్ ఇమేజ్ రాదని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి,ఆకలి,ఆత్మహత్యలు లేని,ఆడపిల్లలపై అత్యాచారాలు లేని తెలంగాణ గా మారిస్తే ప్రపంచ మోడల్గా మారుతుందని అన్నారు.కార్పొరేట్ కంపెనీల అభివృద్ధి కోసం ఆడపిల్లలను విలాస వస్తువుగా మార్చి,అందాల పోటీ పేరు తో కొన్ని కోట్ల రూపాయల ఖర్చుపెట్టి,మహిళలను ఈ ప్రభుత్వాలు అవమానిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అందాల పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రద్దు చేయని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు కల్లూరి పద్మ పివైఎల్ డివిజన్ నాయకులు పద్దం లక్ష్మణరావు ఓరుగంటి శ్రీను కురసం ముకేష్ మండల నాయకులు ఈసం శివ వెలకం వెంకటేష్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అపార్ట్మెంట్లలో వంటగ్యాస్ వాడకంలో అప్రమత్తంగా మెలగాలి ఫైర్ ఆఫీసర్ జి అబ్రహం.



**జంగారెడ్డిగూడెం: సి కే న్యూస్** అపార్ట్మెంట్లలో వంటగ్యాస్ వాడకం పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక అగ్నిమాపక కేంద్రం అధికారి జి.అబ్రహం అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మూడవ రోజు బుధవారం జంగారెడ్డిగూడెం పట్టణంలోని శ్రీహోమ్స్ అపార్ట్మెంట్ నందు అగ్నిమాపక శాఖ సిబ్బంది వంట గ్యాస్ వినియోగం, అగ్ని ప్రమాదాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అపార్ట్మెంట్ లో నివసిస్తున్న వారికి గ్యాస్, ఎలక్ట్రికల్ పరికరాలు వినియోగంలో తీసుకోవలసిన జాగ్రత్తలు అబ్రహం వివరించారు. అగ్ని ప్రమాదాల గురించి అవగాహన కలిగించి, తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రదర్శన ద్వారా వివరించారు. కర పత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఫైర్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జడ్పీ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు




**ప్రకాశం జిల్లా, వెలిగండ్ల సి కే న్యూస్** వెలిగండ్ల మండలం ఇమ్మడిచెరువు జడ్పీ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.శ్యామల కాశిరెడ్డి గారి సహకారంతో నిర్మించిన డైనింగ్ హాల్ ను ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి,సినీ యాక్టర్ పృథ్వి పాఠశాల విద్యార్థులతో కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'మనీ'నే లేని కేసులో మనీ ల్యాండరింగ్ జరిగిందని ఆరోపణలు చేయడం అత్యంత దారుణం..




**ఒంగోలు సి కే న్యూస్** 'మనీ'నే లేని కేసులో మనీ ల్యాండరింగ్ జరిగిందని ఆరోపణలు చేయడం అత్యంత దారుణం అని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షురాలు తుర్కపల్లి నాగలక్ష్మి అన్నారు.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాలతో ఏపీసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి పిలుపు మేరకు నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన అసత్య చార్జ్‌షీట్‌ను ఖండిస్తూ, శ్రీమతి సోనియా గాంధీ గారు మరియు పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారికి మద్దతుగా ఒంగోలు లో నిరసన కార్యక్రమం చేపట్టారు.బీజేపీకి కాంగ్రెస్ అంటే భయం పట్టుకుంది. దేశంలో కాంగ్రెస్ ఎదుగుదలను జీర్ణించుకోలేక పోతుందనీ,అందుకే దర్యాప్తు సంస్థలు సీబీఐ ఈ డి లను సొంత ఏజెన్సీలుగా వాడుతుందనీ ఆమె అన్నారు.ప్రతిపక్షంపై అక్రమ కేసులు బనాయిస్తుందనీ,అగ్ర నాయకత్వాన్ని అణగదొక్కాలని చూస్తు.. ప్రశ్నించే గొంతును నొక్కాలని కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.నేషనల్ హెరాల్డ్ ఆస్తులను స్వాధీనం చేయడాన్ని, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా,రాహుల్ గాంధీ గారిపై ఈ డి ఛార్జ్ షీట్ దాఖలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్ని అన్నారు.భారత స్వాతంత్ర్య సమరయోధులను, దేశ మహోన్నత నేతలను,వారు చేసిన కృషిని బీజేపీ అవమానపరుస్తోందనీ,ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని అన్నారు. బీజేపీ చేస్తున్న నీచ రాజకీయాలకు, ప్రతీకార చర్యలకు ఇది నిదర్శనం.మీ వేధింపులకు మౌనంగా ఉంటూ..మీ దుశ్చర్యలను చూస్తూ ఊరుకునేది కాదు కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.కాంగ్రెస్ మీద మీరు చార్జిషీట్ వేయడం కాదు.. బీజేపీ మీదే ప్రజలే ఛార్జ్ షీట్ వేసే సమయం దగ్గరపడింది. అదానీ లాంటి వాళ్ళకు దేశాన్ని ఎలా దోచి పెడుతున్నారో ప్రజలకు అర్థం అయ్యింది అనీ నాగలక్ష్మి అన్నారు.

# మోడి ప్రతీకార రాజకీయాలకు నిదర్శనం..





- ఈడీ చార్జిషీట్ లో సోనియా, రాహుల్ గాంధీల పేర్లు చేర్చడం పై ఆగ్రహం వ్యక్తం చేసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ .

**తల్లాడ ఏప్రిల్ 16 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ పై ఈడి చార్జ్ షీట్ దాఖలు చేయడానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ తీవ్రంగా ఖండించారు. అనంతరం కాపా సుధాకర్ మాట్లాడుతూ సోనియా గాంధీ రాహుల్ గాంధీ పేర్లను చార్జ్ షీట్ లో చేర్చడం ముమ్మాటికి ప్రతికారమే అని మండిపడ్డారు. ఆస్తులు జప్తు చేయడం చట్టబద్ధ పాలన ముసుగులో ప్రభుత్వం ప్రయోజత నేరం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ పోరాడుతున్నందువల్లే తప్పుడు కేసులు బనాయించి ఆయన నోరు నొక్కేయాలని చూస్తున్నారని కేంద్ర ప్రభుత్వ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని ప్రతిపక్షాలపై ఇది నేరుగా చేస్తున్న దాడిగా అభివర్ణించారు. ప్రతీకార రాజకీయాలకు ఇది పరాకాష్టం అని అన్నారు. ప్రధాని ,హోంమంత్రి ప్రజల సమస్యల పరిష్కరించడంలో విఫలమవుతున్నారని అందుకే ప్రజల దృష్టికి మళ్లించడానికి నిరంతరం ప్రయత్నిస్తున్నారని కాపా సుధాకర్ గారు ప్రకటనలో ఆరోపించారు.

## బి ఆర్ఎస్ 25వ ఆవిర్భావ రజతోత్సవ సభ విజయవంతం చేయడం కొరకు పిఎస్ గార్డెన్లో బి ఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**బి ఆర్ ఎస్ 25వ ఆవిర్భావ రాజతోత్సవ సభలి విజయవంతం చేయడం కోసం ఈ నెల 22-04-2025 మంగళవారం రోజున ఉదయం 10:00 గంటలకు %ఆ% గార్డెన్లో బి ఆర్ ఎస్ మండల ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం జరగనున్నట్లు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు బిసు చందర్ గౌడ్లి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇట్టి సన్నాహక సమావేశానికి మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారు, %దీ=వా% జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి గారు, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి గారు, మాజీ %బీరా% బూడిద బిక్షమయ్య గౌడ్ గారు, భువనగిరి పార్లమెంట్ %దీ=వా% పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ గారు హాజరవుతున్నారు ఇట్టి సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి %దీ=వా% మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాం. ఈ సమావేశంలో %దీ=వా% మండల సెక్రెటరీ జనరల్ పంజాల వెంకటేష్ గౌడ్, యాస రంగారెడ్డి, జిల్లా నాయకులు యాస. ఇంద్రారెడ్డి,



కోరే బిక్షపతి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం.దశరథ గౌడ్, మాజీ ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు యం.డీ. అజీముద్దీన్ %దీ=వా% మండల నాయకులు ఎలిమినేటి ఎలేందర్ , వెంకట్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఇట్లు
బీసు.చందర్ గౌడ్
%దీ=వా% మండల పార్టీ అధ్యక్షుడు
ఆత్మకూర్ (యం)

# రైతులకు ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలి, తాసిల్దార్ శ్రీకాంత్



**ఏప్రిల్ 16,( సీ కే న్యూస్) చేగుంట** :మెదక్ జిల్లా కలెక్టర్,%డ% ఆర్డిఓ ఆదేశాల మేరకు, తహసీల్దార్ శ్రీకాంత్, అధ్యక్షతన, ఎంపీడీఓ,కార్యాలయం లో, ఏ ఓ,ఏ ఈ ఓ, ఎం పి ఓ,ఏపీఎం, సి ఏ, రైస్ మిల్లర్స్, పీపీసీ ఇంచార్జ్, పంచాయతీ కార్యదర్శులతో చేగుంట ఎంపీడీఓ కార్యాలయం లో సమావేశం నిర్వహించరు, ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీకాంత్, మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ నియమ, నిబంధనలకు, అనుగుణంగా వరి ధ్యానం, సేకరణ జరగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించడం జరిగింది. రైస్ మిల్లర్లకు కనీసం రోజుకు 6 నుండి 8 లారీలు అన్లోడ్ చేసుకోవాలని రైస్ మిల్లర్లకు కోరారు. రైతులు ధాన్యం శుద్ధి చేసి కొనుగోలు కేంద్రాలకు తేవలని, తద్వారా రైతు కు ఎక్కువ లాభం లభిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ చిన్నారెడ్డి, అగ్రికల్చర్ అధికారి హరిప్రసాద్, ఎంపీవో, గిర్దవర్, ఏపీఎం, రైస్ మిల్లు యజమాని లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

## ఆలయ నిర్మాణాలు సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలు...

### విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మూడు లక్షల 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే...

### విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెబ్బేరు ఏప్రిల్16 (సి కే న్యూస్)**
ఆలయ నిర్మాణాలు,విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు,మన సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలుగా చెప్పుకోవచ్చునని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.వనపర్తి పట్టణంలోని పాత బజార్ లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమటేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అక్కడే జరుగుతున్న హోమాలను సందర్శించిన ఎమ్మెల్యేకు పండితులు వేదాశీర్వచనం అందజేశారు
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో ప్రజల మధ్యన సఖ్యత ఏర్పడుతుందని సమిష్టిగా నిర్వహించుకునే ఈ కార్యక్రమాల వలన పండగ వాతావరణం నెలకొంటుందని ఆయన పేర్కొన్నారు.ఆలయ నిర్మాణంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి 3లక్షల 50 వేల రూపాయల" ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఎమ్మెల్యేకు నిర్వాహకులు శాలువాలతో సన్మానం చేశారు

# చర్చగా మారిన ఆర్పీ సిసోడియా బదిలీ వ్యవహారం

## ముక్కు సూటితనమే మైనస్సా

**విజయవాడ, ఏప్రిల్ 16, :** ఏపీ రెవిన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా బదిలీ వ్యవహారం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అధికారుల మధ్య ఆధిపత్య పోరులో భాగంగా సిసోడియాను అప్రధాన్య పోస్టుకు బదిలీ చేసినట్టు ప్రచారం జరుగుతోంది. గత నెలలో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సిసోడియా స్వాగతోపన్యాసం చేయాల్సి ఉన్నా ఆయన మాట్లాడలేదు. ఇటీవలి కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆర్పీ సిసొడియా స్వాగతోపన్యాసం చేయకుండా కొందరు సిఎంఓ అధికారులు అడ్డు పడ్డారనే ప్రచారం జరిగింది. అప్పట్లోనే ఏపీ ఐఏఎస్ అధికారుల్లో ఏదో జరుగుతోందనే ప్రచారం జరిగింది. తాజాగా సిసోడియాకు స్థాన చలనం కలగడంతో అధికారుల మధ్య ఆధిపత్య పోరు చర్చనీయాంశంగా మారింది.పలువురు ఐఏఎస్ అధికారుల్ని బదిలీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోస్టింగ్ లేకుండా ఖాళీగా ఉన్న పలువురు అధికారులకు కూడా పోస్టింగ్ దక్కింది. వీరిలో వైసీపీ హయంలో చక్రం తిప్పిన అధికారులు కూడా ఉన్నారు. జగన్ హయంలో సిఎంఓలో పనిచేసిన అధికారులతో పాటు పలువురు కన్ఫర్డ్ ఐఏఎస్‌లకు పోస్టింగ్ దక్కింది. ఈ క్రమంలో స్పెషల్ సీఎస్‌గా ఉన్న అధికారిని అప్రధాన్య పోస్టుకు బదిలీ చేయడం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ప్రస్తుతం ఏపీ సీఎస్‌గా 1992 బ్యాచ్‌కు చెందిన విజయానంద్ ఉన్నారు. ఈ ఏడాది నవంబర్‌లో విజయానంద్ పదవీ విరమణ చేస్తారు. ప్రభుత్వం మరికొంత కాలం ఆయన పదవీ కాలాన్ని పొడిగించే అవకాశాలు లేకపోలేదు.సీఎస్ కంటే సీనియార్టీలో శ్రీలక్ష్మీ ముందు ఉన్నారు. శ్రీలక్ష్మీపై పలు అభియోగాలు ఉన్నాయి. గత ప్రభుత్వం పురపాలక శాఖ బాధ్యతలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీనియార్టీలో ముందున్నా శ్రీలక్ష్మీని పక్కన పెట్టారు. ఆమె తర్వాత సీనియార్టీలో అనంతరాము, సాయిప్రసాద్‌బీ అజయ్ జైన్ ఉన్నారు. సాయిప్రసాద్ 2026 మే నెలలో, అజయ్ జైన్ 2026 జులైలో పదవీ విరమణ చేస్తారు. వారి తర్వాత సీనియర్‌గా 1991 బ్యాచ్‌కు చెందిన ఆర్పీ సిసోడియా ఉన్నారు. ఈ క్రమంలో అధికారుల మధ్య నెలకొన్న విభేదాలతో సిసోడియా బలయ్యారని ప్రచారం జరుగుతోంది.అధికారుల పనితీరుపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిఘా వర్గాల నుంచి సమాచారాన్ని సేకరిస్తుంది. ఈ క్రమంలో కీలక శాఖలకు బాధ్యులుగా ఉన్న అధికారుల పని తీరుపై నెలన్నర క్రితం ఇంటెలిజెన్స్ అధికారులు సమాచారాన్ని సేకరించారు. ఈ క్రమంలో సిఎంఓలో పనిచేసే అధికారుల పనితీరుపై ఇంటెలిజెన్స్ వర్గాలు సమాచారాన్ని సేకరించాయి.పలువురు అధికారుల వ్యవహార శైలిపై నిఘా వర్గాలు సమాచారాన్ని సేకరించినా కొందరు అధికారులు ప్రత్యేకంగా ఆర్పీ సిసోడియా పనితీరును ప్రభుత్వ పెద్దలకు చేరవేసినట్టు తెలుస్తోంది. దీని వెనుక జరిగిన పరిణామాలపై అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది.రెవిన్యూ శాఖ బాధ్యుడిగా జిల్లా కలెక్టర్ల పనితీరుకు స్పెషల్ సీఎస్‌ను బాధ్యుడిని చేసినట్టు ఐఏఎస్‌లలో ప్రచారం జరుగుతోంది. జిల్లాల్లో పెండింగ్ ఫైల్స్ క్లియర్ కాకపోవడానికి సిసోడియాను బాధ్యుడిని చేసి కొద్ది రోజులుగా పక్కన పెట్టినట్టు తెలుస్తోంది. మరోవైపు కీలకమైన రెవిన్యూ శాఖను తమకు నచ్చిన వారికి అప్పగించే క్రమంలోనే సిసోడియాను పదవి నుంచి తప్పించారనే ప్రచారం ఉంది. ఈ క్రమంలో సిసోడియాపై ఇచ్చిన నివేదికలో పలు ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది. రెవిన్యూ శాఖలో ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం పెరగడం, భూ కేటాయింపులు, అనుమతులను మంజూరు చేయడంలో నిబంధనల ఉల్లంఘనలు తెరపైకి వచ్చాయి.రెవిన్యూశాఖలో పనిచేస్తోన్నఓ రిటైర్డ్ ఉద్యోగిపై పలు ఆరోపణలు రావడంతో కొద్ది రోజుల క్రితం అతడిని పదవి నుంచి తప్పించారు. 73ఏళ్ల సదరు ఉద్యోగి.. రిటైర్మెంట్ తర్వాత కూడా రెవిన్యూ శాఖలో పని చేస్తున్నారు. అనుభవం పేరుతో రెవిన్యూ శాఖలో చక్రం తిప్పుతున్నారు. ఈ క్రమంలో విశాఖపట్నంలో చేసిన భూ కేటాయింపులు వివాదాస్పంగా మారాయి. జిల్లాల్లో భూముల వ్యవహారాల్లో వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, రెవిన్యూ శాఖ ఉన్నతాధికారి పేరుతో పైరవీలు చేస్తున్నట్టు తెలియడంతో అతడిని తొలగించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ఐఏఎస్ అధికారికి మాజీ ఉద్యోగికి మధ్య తీవ్ర స్థాయిలో ఘర్షణ జరిగినట్టు సచివాలయ వర్గాలు చెబుతున్నాయి.తమ సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగిని తొలగించడంతో కొన్ని కుల సంఘాలు రెవిన్యూ శాఖ కార్యదర్శిపై సీఎంఓలో ముఖ్యమైన అధికారులకు

ఫిర్యాదులు చేశాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పోస్టుకు ఆర్పీ సిసోడియా ప్రయత్నాలు చేస్తున్నారని తెలియడంతో ఆయన్ని కీలక బాధ్యతల నుంచి తప్పించేందుకు ప్రయత్నాలు జరిగినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా వ్యక్తిగత ఆరోపణలతో నివేదికలు ఇచ్చినట్టు తెలుస్తోంది.గుంటూరు జిల్లాకు చెందిన బీజేపీ నాయకుడితో ఐఏఎస్ అధికారి సన్నిహితంగా ఉంటున్నాడని నిఘా వర్గాల ద్వారా గుర్తించాయి. సీఎస్ రేసులో ఉన్న ఇతర ఐఏఎస్‌లు అప్రమత్తం కావడం, సిసోడియాను కీలక బాధ్యతల నుంచి తప్పించేందుకు స్కెచ్ వేసినట్టు తెలుస్తోంది.ఆర్పీ సిసోడియా రెవిన్యూ శాఖ బాధ్యతలు నిర్వహించిన సమయంలో "కవి" పేరుతో ఓ ప్రైవేట్ వ్యక్తి పెత్తనం చెలాయించినట్టు తెలుస్తోంది. రెవిన్యూ శాఖ మంత్రి తాలుకా అంటూ గత పది నెలలుగా రెవిన్యూ శాఖలో చక్రం తిప్పాడని ప్రభుత్వ పెద్దలకు సన్నిహితుడు కావడంతో ఆ శాఖ కార్యదర్శి చూసి చూడనట్టు వదిలేశారు. ప్రైవేట్ సంభాషణల్లో ఐఏఎస్ అధికారి చేసిన వ్యాఖ్యలను రికార్డు చేసి సిఎంఓకు చేరవేయడంతో తాజా బదిలీ జరిగినట్టు తెలుస్తోంది.ఈ క్రమంలో రెవిన్యూ శాఖలో ప్రైవేట్ వ్యక్తుల నిర్వాకంపై కొందరు రెవిన్యూ శాఖ కార్యదర్శిని అప్రమత్తం చేసినా మంత్రి తాలుకాగా ప్రచారం కావడంతో సిసోడియా తేలిగ్గా తీసుకోవడం ఆయన కొంప ముంచినట్టు తెలుస్తోంది. ఈ మొత్తం వ్యవహారంలో ఆ శాఖ బాధ్యులు సురక్షితంగా ఉంటే ఐఏఎస్ అధికారి మాత్రం బలయ్యారు. మొత్తంగా ఏపీ క్యాడర్ ఐఏఎస్‌లలో నెలకొన్న విభేదాలు తాజా బదిలీలు అద్దం పడుతున్నాయి

# ఏపీకి గేమ్ ఛేంజర్ గా టీసీఎస్


**విశాఖపట్టణం, ఏప్రిల్ 16, :**
ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగానికి శుభవార్తే! విశాఖపట్నంని టెక్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కి కేవలం 99 పైసలకే 21.16 ఎకరాల భూమిని కేటాయించడం, ఏప్రిల్ 15న కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనను ఆమోదించడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.విశాఖపట్నం త్వరలో ఐటీ హబ్‌గా మారబోతుంది. దేశంలోనే అతిపెద్ద ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేవలం 99 పైసలకే 21.16 ఎకరాల భూమిని కేటాయించడం ప్రస్తుతం సంచలనం రేపుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయం విశాఖపట్నం ఐటీ రంగానికి గేమ్ ఛేంజర్‌గా మారుతుందా అనే చర్చలు మొదలయ్యాయి.ఇది నిజంగా ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగానికి శుభవార్తే! విశాఖపట్నంని టెక్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కి కేవలం 99 పైసలకే 21.16 ఎకరాల భూమిని కేటాయించడం, ఏప్రిల్ 15న కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనను ఆమోదించడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ చర్యతో ఏపీ ఐటీ రంగంలో గేమ్ చేంజర్ అవుతుందా అనే చర్చలు మొదలయ్యాయివిశాఖపట్నంని ప్రధాన సాంకేతిక కేంద్రంగా మార్చేందుకు ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే టీసీఎస్ కు భూమిని కేటాయించింది. ఐటీ మంత్రి నారా లోకేష్ 2024 అక్టోబర్‌లో ముంబైలోని టాటా ప్రధాన కార్యాలయానికి వెళ్లినప్పుడు టీసీఎస్‌కి ఈ ప్రతిపాదనను మొదటగా వినిపించారు. తమ తదుపరి భారీ అభివృద్ధి కేంద్రం కోసం ఆంధ్రప్రదేశ్‌ను పరిగణించాలని టెక్ దిగ్గజాన్ని కోరారు.ఆ తర్వాత నెలల్లో, ఏపీ ప్రభుత్వం టీసీఎస్‌తో నిరంతరం చర్చలు జరిపింది. చివరికి సోమవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఈ చర్య ద్వారా పరిశ్రమకు స్ట్రాంగ్ మెసేజ్ పంపాలని ప్రభుత్వం భావిస్తోంది. ఉన్నత స్థాయి సాంకేతిక పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని, పోటీతత్వంతో ఉందని చాటి చెప్పాలని చూస్తోంది. ఈ నిర్ణయం గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ టాటా మోటార్స్‌కు సనంద్‌లో




99 పైసలకు భూమిని కేటాయించిన పారిశ్రామిక వ్యూహంతో పోల్చి చూస్తున్నారు. ఈ చర్య రాష్ట్ర ఆటోమోటివ్ రంగాన్ని ప్రోత్సహించిందని అందరూ అంటారు. ఇప్పుడు ఏపీ కూడా అదే బాటలో ఐటీ రంగాన్ని ప్రోత్సహించాలని చూస్తోంది"ఐటీ రంగానికి ఇది మా సనంద్ క్షణం" అని ప్రభుత్వ అధికారి అన్నారు. "ప్రతి టెక్ కంపెనీ మ్యాప్‌లో విశాఖపట్నం ఉండాలని మేము కోరుకుంటున్నాము" అని ఆయన చెప్పారు. విశాఖపట్నంలో కార్యకలాపాల స్థాయికి సంబంధించి టీసీఎస్ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. కానీ, ఈ చర్యతో విశాఖ ఐటీ రంగంలో భారీ మార్పులు వస్తాయని అందరూ భావిస్తున్నారు. అప్పట్లో గుజరాత్‌లో నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయం ఆటోమొబైల్ పరిశ్రమ వృద్ధికి దోహదపడింది. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం అదే తరహాలో ఐటీ రంగాన్ని ప్రోత్సహించడం విశాఖపట్నానికి ఎంతవరకు లాభిస్తుందో చూడాలి. టీసీఎస్ దాదాపు రూ. 1,370 కోట్లు పెట్టుబడి పెట్టనుంది, 10,000 మందికి ఉద్యోగాలు కల్పించనుంది. ఇది విశాఖపట్నం ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ప్రోత్సాహాన్ని అందిస్తుంది.విశాఖపట్నాన్ని ప్రధాన ఐటీ కేంద్రంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పం ఈ నిర్ణయంలో స్పష్టంగా కనిపిస్తోంది. ఇతర టెక్ కంపెనీలను ఆకర్షించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయా అనేది చూడాలి. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు సృష్టించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది యువతకు ఉపాధి అవకాశాలను పెంచుతుంది. 99 పైసలకే భూమి కేటాయించడం ద్వారా పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సంకేతాలు పంపుతోంది. పరిశ్రమలకు అనుకూల విధానాలతో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతుందా అనేది చూడాలి. తెలంగాణ ప్రభుత్వం సైబర్ టవర్స్ వంటి భారీ ప్రాజెక్టులతో ఐటీ రంగాన్ని ప్రోత్సహిస్తోంది. ఏపీ ప్రభుత్వం టీసీఎస్ కు భూమి కేటాయించడం ద్వారా తెలంగాణకు గట్టి పోటీ ఇవ్వడానికి ప్రయత్నిస్తుంది. ఈ నిర్ణయం విశాఖపట్నం ఐటీ రంగానికి గేమ్ ఛేంజర్ అవుతుందా అనేది కాలమే నిర్ణయి స్తుంది. అయితే, ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలు విశాఖప ట్నం ఐటీ రంగానికి ఒక కొత్త దిశను చూపుతున్నాయి.

# నెలకు మద్యం దందా 60 కోట్లపైనే

**నెల్లూరు, ఏప్రిల్ 16,** :మద్యం కుంభకోణంలో ప్రధానంగా వినిపిస్తున్న పేరు రాజ్ కసిరెడ్డి. ఈ మొత్తం ఎపిసోడ్లో ఆయనే కర్త,కర్మ,క్రియ. ఈ కుంభకోణంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం ముమ్మరంగా వేటాడుతోంది. విచారణ కోసం పిలిచినా ఆయన లెక్క చేయలేదు. నోటీసులు ఇచ్చిన స్పందించలేదు. దీంతో ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు ఆయన ఇల్లు, కార్యాలయాలు, సన్నిహితులు, స్నేహితుల ఇళ్లల్లో సోదాలు చేస్తున్నారు. సోమవారం హైదరాబాద్ చేరుకున్న 50 మంది ఏపీ పోలీసులు తెలంగాణ పోలీసులతో కలిసి తనిఖీలు చేపట్టారు. లిక్కర్ కింగ్ పిన్ గా ఉన్న రాజ్ కసిరెడ్డి అరెస్టు లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.అయితే ఈ దర్యాప్తు బృందానికి నేతృత్వం వహిస్తున్నారు ఏఎస్పీ భూషణం . అయితే ఈ దర్యాప్తులో నమ్మలేని నిజాలు బయటకు వస్తున్నాయి. రాజ్ కసిరెడ్డి సినిమా వ్యాపారంలో పెట్టుబడులు పెట్టేందుకు బినామీ పేర్లతో ఈడి క్రియేషన్స్ అనే సంస్థను ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. ఇప్పటికే పలు సినిమాల నిర్మాణంలో భాగస్వామిగా కూడా ఉన్నారని గుర్తించారు దర్యాప్తు బృందం అధికారులు. మరిన్ని కొత్త ప్రాజెక్టులు చేపట్టేందుకు ఒప్పందాలు చేసుకుంటున్న తరుణంలోనే మద్యం స్కాం



బయటపడినట్లు తెలుస్తోంది. అదేవిధంగా రియల్ ఎస్టేట్, పవర్ ప్లాంట్స్ లోను వాటాలు పెట్టారని చెబుతున్నారు. కసిరెడ్డి కూతురు ఇషాని పేరుతో ఓ ఇన్ఫ్రా సమస్తను సైతం నెలకొల్పారని పోలీసులు చెబుతున్నారు. హైదరాబాదులోని పలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా వాటాలు పెట్టారని%ా% బ్లాక్ మనీని వైట్ గా మార్చేశారని పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది.వాస్తవానికి రాజ్ కసిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐటీ సలహాదారుడు. ఆయనకు మద్యం కుంభకోణంతో సంబంధం ఎలా అన్నది ఇప్పుడు ప్రశ్న. పేరుకే ఐటి సలహాదారుడు కానీ.. ఆయన ఎక్కువగా మద్యం వ్యాపారాన్ని పర్యవేక్షించాలని ఫిర్యాదులు ఉన్నాయి. హైదరాబాద్ కేంద్రంగా మరోవైసీపీ నేతతో కలిసి ఆయన ఈ దందా నడిపినట్లు సమాచారం. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఏ రోజు ఏ బ్రాండ్ అమ్మాలనేది రాజ్ కసిరెడ్డి డిసైడ్ చేసేవారని.. తమకు ముడుపులు ఇచ్చిన కంపెనీలకి ఆర్డర్లు ఇచ్చేవారని.. ఇందుకోసం కేసుకు 150. ఇలా ప్రతినెల కమీషన్ల రూపంలో 60 కోట్ల రూపాయలు వసూలు చేసేవారని పోలీస్ దర్యాప్తులో తేలినట్లు సమాచారం. వైసిపి పాలనలో నాలుగేళ్ల ఎనిమిది నెలల పాటు ఈ దందా కొనసాగిందని.. వేల కోట్ల రూపాయలు అక్రమంగా కూడేసారని రాజ్ కసిరెడ్డి పై ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రాజ్ కసిరెడ్డి కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం హైదరాబాదులో జల్లెడ పడుతోంది. ఆయన అవినీతిపరుడు అంటూ పత్రికల్లో కథనాలు వచ్చిన రాజ్ కసిరెడ్డి ఎంతవరకు స్పందించలేదు. ప్రస్తుతం ఆయన హైదరాబాదులోనే ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. కొద్దిరోజుల కిందట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ నేత విజయసాయిరెడ్డి మద్యం స్కాం విషయంలో సంచలన ఆరోపణలు చేశారు. రాజ్ కసిరెడ్డి సూత్రధారి అని తేల్చేశారు.

# 1500 ఎకరాల్లో అమరావతి మెగా రైల్వే స్టేషన్

**విజయవాడ, ఏప్రిల్ 16, :** దేశంలోనే అతి పెద్ద రైల్వే స్టేషన్ కి అమరావతి కేరాఫ్ అడ్రస్ గా మారబోతోంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని దక్షిణ భారత దేశంలోనే అత్యంత ముఖ్యమైన స్టేషన్లలో ఒకటిగా మార్చబోతోంది రైల్వే శాఖ. దాదాపు 1500 ఎకరాల సువిశాల ప్రాంగణంలో మెగా రైల్వే స్టేషన్ ఏర్పాటు కానుంది. నెక్కల్లు-పెదపరిమి సమీపంలో ఈ స్టేషన్ ఉంటుంది.మెగా రైల్వే స్టేష్ తో పాటు.. దానికి అనుసంధానంగా రైల్వే లైన్లను నిర్మించేందుకు రైల్వే శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. తొలి విడతలో ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి అమరావతికి రైల్వే లైన్ నిర్మిస్తోంది. మొత్తం 56.53 కి.మీ. రైల్వే లైన్‌లో తొలి దశలో 27 కి.మీ. ఏర్పాటు చేయబోతున్నారు. దాములూరు-వైకుంఠపురం మధ్య కృష్ణానదిపై 3.2 కి.మీ. పొడవున రైల్వేబ్రిడ్జి నిర్మాణాన్ని కూడా చేపట్టబోతున్నారు. దీనికోసం తొలి దశలో 800 కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నట్టు తెలుస్తోంది. మొత్తంగా అమరావతి సెంట్రిక్ గా జరిగే రైల్వే పనులకోసం 2245 కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నారు. రాబోయే నాలుగేళ్లలో ఈ పనులన్నీ పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు.ఉత్తరాదికి, మధ్య భారత దేశానికి, దక్షిణాదికి ఒక వారధిగా అమరావతి రైల్వే స్టేషన్ ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. అమరావతి నుంచి దేశంలోని అన్ని ప్రముఖ నగరాలకు రైల్వే లైన్లు ఉంటాయి. బెంగళూరు, కోల్‌కత, నాగపూర్, చెన్నై, హైదరాబాద్, ఢిల్లీ, దేశంలోని ఇతర నగరాలకు సైతం కనెక్టివిటీ పెంచుతారు. ఇక కార్గో టెర్మినల్ మరో ప్రత్యేకత. సరకు రవాణాకోసం రాష్ట్రంలోని ప్రధాన ఓడరేవులైన మచిలీపట్నం పోర్ట్, కాకినాడ, గంగవరం, కృష్ణపట్నం పోర్ట్ లతో అమరావతికి లింక్ ఏర్పాటు చేస్తారు. మల్టీ మోడల్ కమర్షియల్ కార్గో టెర్మినల్ ని ఎన్టీఆర్ జిల్లాలోని పరిటాల వద్ద ఏర్పాటు చేయబోతున్నారు.అమరావతి ప్రాంతంలో ఉన్న అమరలింగేశ్వర స్వామి ఆలయం, ఉండవల్లి కేవ్స్, అమరావతి స్థూపం, ధ్యాన బుద్ధ విగ్రహం.. ఇలా పర్యాటకంగా కూడా అమరావతి అభివృద్ధికి ఈ రైల్వే లైన్లు దోహదపడతాయని అంటున్నారు. అమరావతితోపాటు ఆంధ్రప్రదేశ్ లో 73 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తామని రైల్వే శాఖ ప్రకటించింది.అమరావతి నగరానికి రైల్వేలైన్ ను 2017-18లోనే కేంద్రం మంజూరు చేసింది. కానీ వివిధ కారణాల వల్ల అప్పట్లో అది సాధ్యం కాలేదు. పనులు కూడా ముందుకు కదల్లేదు. వైసీపీ ప్రభుత్వంలో అమరావతి అభివృద్ధి పూర్తిగా మూలన పడింది. తిరిగి ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతి పనులు చకచకా ముందుకు కదులుతున్నాయి. ఈసారయినా అమరావతిలో శాశ్వత నిర్మాణాలు చేపట్టి, అభివృద్ధి అంటే ఏంటో చూపించి ఎన్నికలకు వెళ్లాలని సీఎం చంద్రబాబు ఆలోచిస్తున్నారు. అందుకే ఎన్నికలకు ముందుగానే అమరావతి రైల్వే ప్రాజెక్ట్ ని పూర్తి చేయాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాజధానికి రైల్వే టెర్మినల్ ప్రధాన ఆకర్షణగా మారుతుంది. అమరావతి రైల్వే లైన్ నిర్మాణంపై కేంద్రం కూడా ఉత్సాహంగా ఉంది. ఇప్పటికే పలుమార్లు రైల్వే మంత్రి కూడా అమరావతి రైల్వే పురోగతిపై స్పందించారు.

## విశాఖ అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్

**విశాఖపట్టణం, ఏప్రిల్ 16, :** రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం వైజాగ్. రాష్ట్రం విడిపోయిన తర్వాత.. విశాఖ అభివృద్ధిపై ప్రభుత్వాలు స్పెషల్ ఫోకస్ పెట్టాయి. మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాయి. పరిశ్రమలను ఆకర్షిస్తున్నాయి. ఐటీ కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నాయి. దీంతో విశాఖ చుట్టుపక్కల భూముల రేట్లు క్రమంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో భూములపై పెట్టుబడి పెడితే.. భవిష్యత్తు బంగారం అవుతుందని నిపుణులు చెబుతున్నారు..భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం రాబోతుంది. దీంతో ఈ ప్రాంతం రియల్ ఎస్టేట్ పరంగా చాలా ముఖ్యమైనదిగా మారుతోంది. విమానాశ్రయానికి దగ్గరగా ఉన్నందున నివాస, వాణిజ్య స్థలాలకు డిమాండ్ పెరుగుతోంది. అనందపురం, తగరపువలస వంటి ప్రాంతాలు కూడా భోగాపురానికి సమీపంలో ఉండటంతో అభివృద్ధి చెందుతున్నాయి.మధురవాడ..ఇది విశాఖపట్నంలోని ప్రధాన ఐటీ హబ్. ఇక్కడ అనేక ఐటీ కంపెనీలు, విద్యా సంస్థలు ఉన్నాయి. ఉద్యోగులు, విద్యార్థుల కోసం నివాస స్థలాలకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. గత కొన్నేళ్లుగా ఇక్కడ భూముల రేట్లు స్థిరంగా పెరుగుతున్నాయి. భవిష్యత్తులో కూడా ఇదే ట్రెండ్ కొనసాగే అవకాశం ఉంది.యెండాడ కూడా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇక్కడ అనేక రెసిడెన్షియల్ ప్రాజెక్టులు వస్తున్నాయి. ఇది ఐటీ హబ్‌కు దగ్గరగా ఉండటంతో ఉద్యోగులకు అనుకూలమైన ప్రాంతంగా మారింది. ప్రశాంతమైన వాతావరణం, మంచి కనెక్టివిటీ ఈ ప్రాంతాన్ని ఆకర్షణీయంగా మారుస్తున్నాయి. ఈ ప్రాంతంలో భవిష్యత్తులో భూముల రేట్లు భారీగా పెరిగే అవకాశం ఉంది.గాజువాక, కూర్మన్నపాలెం.. గాజువాక ఒక పారిశ్రామిక ప్రాంతం. ఇక్కడ అనేక పెద్ద పరిశ్రమలు ఉన్నాయి. కూర్మన్నపాలెం కూడా గాజువాకకు దగ్గరగా అభివృద్ధి చెందుతోంది. ఈ ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉండటంతో నివాస స్థలాలకు డిమాండ్ ఉంటుంది.పెందుర్తి, సబ్బవరం..ఈ ప్రాంతాలు నగరానికి కొంచెం దూరంగా ఉన్నప్పటికీ.. ఇక్కడ తక్కువ ధరలకు భూములు అందుబాటులో ఉన్నాయి. భవిష్యత్తులో నగర విస్తరణ జరిగే అవకాశం ఉండటంతో ఇక్కడ కూడా భూముల రేట్లు పెరిగే అవకాశం ఉందిఆనందపురం.. ఇది ఐటీ హబ్‌కు, భోగాపురం విమానాశ్రయానికి మధ్యలో ఉంటుంది. ఇక్కడ రెసిడెన్షియల్ ప్రాజెక్టులు పెరుగుతున్నాయి. ఫలితంగా భూములకు డిమాండ్ ఏర్పడింది.కొత్తవలస.. ఇది కూడా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇక్కడ డీటీసీపీ, వుడా ఆమోదిత లేఅవుట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడి భూములు భవిష్యత్తులో మంచి రాబడినిచ్చే అవకాశం ఉంది.విశాఖపట్నంలో రియల్ ఎస్టేట్ పెట్టుబడులు పెట్టే ముందు.. ఆ ప్రాంతంలోని మౌలిక సదుపాయాలు (రోడ్లు, నీరు, విద్యుత్, రవాణా సౌకర్యాలు మొదలైనవి) పరిశీలించడం ముఖ్యంప్రభుత్వ విధానాలు, నగర విస్తరణ ప్రణాళికలు కూడా భూముల రేట్లపై ప్రభావం చూపుతాయి. నిపుణుల సలహా తీసుకోవడం, ప్రాపర్టీ చట్టపరమైన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించడం చాలా అవసరం.

## ప్రశ్నించడం మానేశారా...

**ఏలూరు, ఏప్రిల్ 16, :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా, అధికారంలో ఉన్నప్పుడు మరోలా వ్యవహరిస్తున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. 2014లో నాడు బీజేపీ, టీడీపీ కూటమికి పరోక్షంగా మద్దతిచ్చిన పవన్ కల్యాణ్ 2019 ఎన్నికలకు వచ్చేసరికి విభేదించారు. సొంతంగా పోటీ చేసిచేతులు కాల్చుకున్నారు. నాడు అమరావతి రాజధాని రైతుల నుంచి 32 వేల ఎకరాల మూడు పంటల భూమిని సేకరించడాన్ని పవన్ కల్యాణ్ తప్పుపట్టారు. రాజధానికి అంత భూములు అవసరమా? అని ప్రశ్నించారు.అంతేకాదు నాడు ఒకడుగు ముందుకేసి రాజధాని ప్రాంతంలో పర్యటించి భూములు తీసుకున్న రైతులకు అండగా నిలబడతానని భరోసా కూడా ఇచ్చి వచ్చారు. అయితే 2024 ఎన్నికల నాటికి ఆయన వాయిస్ మారింది. రాజధాని రైతుల విషయంలో ఆయన తన స్టాండ్ ను మార్చుకున్నారు. అసలు నాడు ప్రశ్నించిన దానిని మర్చిపోయారనిపిస్తుంది. రహదారుల కోసం ఇళ్లను కూల్చివేస్తే ఇప్పటంలో హడావిడి చేసిన పవన్ కల్యాణ్ ఇప్పుడు మౌనంగా ఉండటమేంటని పలువురు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. తాజాగా ప్రభుత్వం రాజధాని అమరావతి కోసం మరో నలభై వేల ఎకరాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు అధికారులు ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశారు. రాజధాని కోర్ కాపిటల్ బయట నలభై ఎకరాలు సేకరించి భవిష్యత్ అవసరాల కోసం ఉంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది కానీ పవన్ కల్యాణ్ దీనిపై ఎలాంటి కామెంట్స్ చేయకపోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అధికారంలో లేనప్పుడు ఒకలా, ఉన్నప్పుడు మరొకలా వ్యవహరించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అయితే రాజధాని రైతులు తమ సమ్మతితోనే భూములు ఇస్తుండటంతో పవన్ కల్యాణ్ మౌనంగా ఉంటున్నారని జనసేననేతలు చెబుతున్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# శారదా పీఠానికి దారేది...

విశాఖ శారదాపీఠానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఇప్పటికే 15 ఎకరాల భూముల అనుమతులు రద్దు చేసిన సర్కార్ తాజాగా ఆక్రమించిన 5వందల కోట్ల విలువైన భూములపై ఫోకస్ చేసింది. ఆ భూములను వెంటనే ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లో ఖాళీ చేయకపోతే తామే కూల్చివేస్తామంటూ నోటీసుల్లో ప్రస్తావించింది. భక్తి ముసుగులో ప్రభుత్వ భూములను ఆక్రమించింది విశాఖ శారదాపీఠం. వందల కోట్లు విలువ చేసే భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వందల కోట్లు విలువైన భూములను తమ ఆధీనంలోకి తీసుకుంది. వైసీపీ హయాంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించింది విశాఖ శారదాపీఠం. గత ప్రభుత్వం అండతో విచ్చలవిడిగా భూములను ఆక్రమించింది. వందల కోట్ల భూములను కబ్జా చేసేసింది. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత శారదాపీఠం భూములపై ఫోకస్ చేసింది. తాజాగా ఆక్రమించిన భూములను వెంటనే ఖాళీ చేయాలని పీఠం మేనేజర్‌కు నోటీసులు ఇచ్చింది. అంతేకాదు వారం రోజుల్లో సమాధానం ఇవ్వకపోతే తామే ఆక్రమణలను కూల్చివేస్తామని హెచ్చరికలు జారీ చేసింది. సర్వే నంబర్ 90లో ఉన్న రహదారి భూమిని ఆక్రమించుకున్నారని ఇది ప్రభుత్వ భూమి. ఇందులో నిర్మాణాలు చేశారని నోటీసుల్లో స్పష్టం చేసింది. భూమిని ఎందుకు స్వాధీనం చేసుకోకూడదో, అక్రమ నిర్మాణాలను ఎందుకు జప్తుచేయకూడదో వారంరోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. విశాఖ జిల్లా పెందుర్తి మండలం చినముషిడివాడలో శారదా పీఠం ఉంది. ఈ పీఠం చుట్టూ జీవీఎంసీ, రెవెన్యూ శాఖకు చెందిన విలువైన భూములు ఉన్నాయి. ఇటు రెవెన్యూ, అటు మున్సిపల్ భూములను పీఠం ఆక్రమించుకుని నిర్మాణాలు చేసినట్లు అధికారులు గుర్తించారు. వీటి విలువ 5వందల కోట్లపైనే. ఈ భూముల సర్వేకు రెవెన్యూ అధికారులు ప్రయత్నించడంతో శారదాపీఠం అడ్డుకుంది. భూములపై దృష్టి పెట్టిన కూటమి సర్కార్ కలెక్టర్, జేసీలను అమరావతికి పిలిపించి భూములకు సంబంధించిన పూర్తి వివరాలు తీసుకుంది. ఆ తర్వాత ఆక్రమణలపై శారదాపీఠానికి నోటీసులివ్వాలని ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్ భూ ఆక్రమణ చట్టం-1905లోని సెక్షన్ 7 కింద పెందుర్తి తహసీల్దార్ శారదాపీఠానికి నోటీసులు ఇచ్చారు. వీఎంఆర్‌డీఏ ఆమోదించిన మున్సిపల్ స్థలం కూడా పీఠం ఆక్రమణలో ఉంది. దాన్ని స్వాధీనం చేసుకునేందుకు వీఎంఆర్‌డీఏ కమిషనర్ హోదాలో కలెక్టర్ మరో నోటీసు ఇవ్వనున్నారు. శారదా పీఠం విశాఖ నగరంలోని పెందుర్తి మండల పరిధిలోని చినముషిడివాడలో ఉంది. ఇక్కడ సర్వే నెంబరు 87/1లో ఈనాం పుంజ 4.85 ఎకరాలుంది. ఇందులో 35 సెంట్లు భూమి ఆక్రమణకు గురైంది. ఇది వీఎంఆర్డీఏ ఆమోదించిన లే-అవుట్‌లో (ఎల్‌పీ నెంబరు 11/86) రోడ్డుగా ఉంది. క్షేత్రస్థాయిలో శారదా పీఠం కార్యాలయ భవనం, గెస్ట్‌హౌస్, స్వామీజీ పీఠం, తారు రోడ్డుతో ప్రవేశ గేటు అందులో ఉన్నాయి. సర్వే నెంబరు 90లో పోరంబోకు భూమి 72 సెంట్లు ఉంది. ఇందులో 22 సెంట్లు రెవెన్యూ రికార్డుల్లో రస్తాగా నమోదైంది. ఈ 22 సెంట్లలో ప్రస్తుతం పీఠం దేవాలయం, తారు రోడ్డు, సగం వరకు కమ్యూనిటీహాల్ భవనం ఉన్నాయి. 91/1 సర్వే నెంబరులో సర్కార్ పుంజ 2.96 ఎకరాలు, 91/3 సర్వే నెంబరులో 1.30 ఎకరాలుంది. ఈ రెండింటి పరిధిలో 16 సెంట్లు వీఎంఆర్డీఏ లేఅవుట్ లో ఖాళీ స్థలంగా ఉంది. ఇందులో ప్రస్తుతం విద్యార్థులకు, టీచర్లకు వసతి గృహంతోకూడిన వేదపాఠశాల ఉన్నాయి. సర్వే నెంబరు 91/9లో 81 సెంట్లు సర్కార్ పుంజ ఉండగా, అందులో 41 సెంట్లలో 3 దేవాలయాలు, సగం కమ్యునిటీ హాల్ నిర్మించి పీఠం ఆధీనంలో ఉన్నాయి. విశాఖలో 300 కోట్లు విలువజేసే భూమిని రూ.15 లక్షలకు శారదాపీఠానికి గత ప్రభుత్వం అప్పగించింది. మార్కెట్ విలువ వసూలు చేయాల్సి ఉన్నా తక్కువ ధరకే కట్టబెట్టారు. ఎకరా రూ.1.5 కోట్లు విలువ ఉండగా కేవలం రూ.1 లక్షకే శారదా పీఠానికి భూములను కేటాయించింది. భూముల కేటాయింపులకు జీవీఎంసీ ఆమోదం పొందలేదు. ఎన్వోసీ కూడా తీసుకోలేదు. వేద పాఠశాల కోసం భూములు తీసుకుని వాణిజ్య అవసరాల కోసం అనుమతి కోరింది. కూటమి ప్రభుత్వం వచ్చాక శారదా పీఠానికి అక్రమంగా ఇచ్చిన భూములు రద్దు చేసింది.





# ఎండలు పెరిగిపోతున్నాయ్.. ఏసీ లేకున్నా ఇంటిని చల్లగా ఉంచుకోండిలా..!

కొన్నేళ్లుగా ఉష్ణోగ్రతలు బాగా పెరిగిపోతున్నాయి. వాతావరణంలో వేడి బాగా పెరుగుతోంది. దాని నుంచి ఉపశమనం పొందడానికి ఇళ్లు, ఆఫీసుల్లో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు ఉపయోగించాల్సిందే. వాటిని కొనడానికి అయ్యే ఖర్చుతోపాటు వాటి నిర్వహణ, విద్యుత్ ఖర్చు కూడా భరించాల్సిందే. అంతేకాదు పేదలు, మధ్య తరగతి వారు ఏసీలు, మంచి కూలర్లు కొనలేరు. ఏవైనా సాధారణ, తక్కువ ధరలో దొరికే అన్ బ్రాండెడ్ కూలర్లు మాత్రమే కొంటుంటారు. తద్వారా తగిన చల్లదనం ఉండదు. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పెద్దగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండానే.. మన ఇంటిని చల్లగా ఉంచుకోవచ్చు. వాటి వల్ల ఇంట్లో చల్లదనంతోపాటు ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల వంటి వాటి వినియోగం కూడా తగ్గుతుంది. మరి అవేమిటో తెలుసుకుందామా..?



## పైకప్పుపై కోటింగ్, టైల్స్...

ఒకే అంతస్తు ఉండే వ్యక్తిగత (ఇండివిడ్యుయల్) ఇళ్లు, అపార్ట్ మెంట్లలో అన్నింటికన్నా పై అంతస్తులో ఉండే ఫ్లాట్ల సీలింగ్ పైకి ఎండ నేరుగా పడుతుంది. అందువల్ల పైకప్పు (సీలింగ్) బాగా వేడెక్కి ఆ వేడి ఇంట్లోకి వస్తుంది. ముఖ్యంగా ఇలా పైకప్పు వేడెక్కి ఉన్నప్పుడు సీలింగ్ ఫ్యాన్ వినియోగించడం వల్ల ఫ్యాన్ పైకప్పు వేడిని గదిలోకి విడుదల చేసి.. వేడి మరింత పెరుగుతుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందాలంటే పైకప్పు పైన నేరుగా ఎండ పడే ప్రాంతంలో కూల్ సిమెంట్ కోటింగ్ లేదా రిఫ్లెక్టివ్ కోటింగ్ వేయించాలి.

కూల్ సిమెంట్ కోటింగ్ అంటే ఒక రకం క్రిస్టల్స్ కలిపి ఉన్న పొడి, సాధారణ సిమెంటు మిశ్రమం. తెలుపు రంగులో ఉండే ఈ మిశ్రమం సూర్యరశ్మిని ఏమాత్రం సంగ్రహించకుండా పరావర్తనం చెందిస్తుంది. అందువల్ల పైకప్పు వేడెక్కదు. ఇంటి లోపల చల్లగా ఉంటుంది. కూల్ సిమెంట్ మిశ్రమం కాకుండా కేవలం తెలుపు రంగులో ఉండే సాధారణ రిఫ్లెక్టివ్ కోటింగ్ లు కూడా లభిస్తాయి. వాటి వల్ల కూడా ప్రయోజనం ఉంటుంది. తెలుపు రంగుకు ఉండే పరావర్తన గుణం వల్ల పైకప్పు తక్కువగా వేడవుతుంది. ఇంటి లోపలి వైపు సీలింగ్ కు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ)తో కోటింగ్ వేయిస్తే పైకప్పు వేడి ఇంట్లోకి ప్రవేశించకుండా ఉంటుంది.

ఇంట్లో పైకప్పుకు కొంచెం కిందుగా థర్మాకోల్ తో ఫాల్స్ సీలింగ్ ఏర్పాటు చేసుకోవడం వల్ల కూడా ఇంట్లో చల్లదనం నెలకొంటుంది. ముఖ్యంగా ఆఫీసులు, చిన్న చిన్న కార్యాలయాల్లో ఇవి ఎక్కువ ఉపయుక్తంగా ఉంటాయి.

డాబా పైన నేరుగా వదిలేయకుండా.. మొజాయిక్ టైల్స్ వంటివి వేయిస్తే కూడా పైకప్పు వేడవకుండా ఉంటుంది. దీనివల్ల ఇంట్లో చల్లగా ఉంటుంది.

## తెర చాపలతో ఎంతో ప్రయోజనం

ఇంట్లో కిటికీలు, తలుపుల వద్ద తెర చాపలను, నారతో తయారయ్యే చాపలను అమర్చుకోవడం వల్ల ఇంట్లోకి వేడి గాలి రాకుండా ఉంటుంది. ఈ చాపలు వేడిని అడ్డుకుంటాయి. దాంతో ఇంట్లోకి చల్లటి గాలి వీస్తుంది. ముఖ్యంగా ఇంట్లోకి గాలి వీచే దిక్కుల్లో ఉన్న కిటికీలు, తలుపుల వద్ద తెరచాపలు ఏర్పాటు చేసి, వాటిని తరచూ కొంత నీటితో తడుపుతూ ఉండడం వల్ల ఇంటి లోపలి ఉష్ణోగ్రత ఏకంగా నాలుగైదు డిగ్రీలు తగ్గే అవకాశం ఉంటుంది. తెరచాపలే కాకుండా కూలర్లలో వినియోగించే తరహా గడ్డి చాపలు, మ్యాట్ లు కూడా లభిస్తాయి. అవి నీటిని ఎక్కువ సేపు పట్టి ఉంచుతాయి. దీంతో ఎక్కువ సేపు చల్లదనం ఉంటుంది. తెర చాపలు, మ్యాట్ ల వంటివి లేకపోతే కాస్త మందమైన బెడ్ షీట్లు, పెద్ద సైజు టవల్స్ వంటివి కూడా నీటితో తడిపి తలుపులు, కిటికీల వద్ద కట్టుకోవచ్చు.

## మొక్కలు పెంచితే ఎన్నో ప్రయోజనాలు

ఇంటి చుట్టూ ప్రదేశం ఉంటే మొక్కలు పెంచడం వల్ల చల్లదనం నెలకొంటుంది. అపార్ట్ మెంట్లు అయితే బాల్కనీలో కుండీలు పెట్టుకుని.. వాటిలో మొక్కలు పెంచొచ్చు. ముఖ్యంగా తీగ మొక్కలు పెంచడం వల్ల అవి ఎక్కువ వైశాల్యం విస్తరించి, చల్లదనాన్ని ఇవ్వగలుగుతాయి. ఇక ఇండివిడ్యువల్ ఇల్లు అయి ఉండి.. ఇంటి చుట్టూగానీ, ముందు, వెనుకగానీ ఖాళీ స్థలం ఉంటే చెట్లు పెంచడం ఎంతో మంచిది. వాటి వల్ల అన్ని కాలాల్లోనూ ప్రయోజనం ఉంటుంది.



ఇంటి పైకప్పుపై చిన్నపాటి తోటను పెంచడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుంది. దీనినే రూఫ్ టాప్ గార్డెన్ అంటారు. డాబాపై వీలైనంత వరకు గార్డెన్ ను ఏర్పాటు చేసుకోవడం వల్ల పైకప్పు వేడెక్కకుండా.. ఇల్లు చల్లగా ఉంటుంది. అంతేగాకుండా మనకు కావాల్సిన కూరగాయలు, పూలు వంటివీ మనమే పండించుకున్నట్లూ ఉంటుంది.

మొక్కలు, చెట్లు ఉన్న ఇళ్లు, పరిసరాల్లో.. చుట్టూ ఉన్న ప్రాంతాల కంటే రెండు, మూడు డిగ్రీల ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుంది.

## ఈ జాగ్రత్తలు చేపడితే మంచి చల్లదనం

సీలింగ్ వేడెక్కి ఉన్నప్పుడు ఇంట్లో సీలింగ్ ఫ్యాన్లను వినియోగించకుండా.. టేబుల్/పెడస్ట్రల్ ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల వంటి వాటిని చల్లదనం కోసం వినియోగించడం బెటర్. గదిలో నేలను నీటితో కడగడం వల్ల ఆ నీరు మెల్లగా ఆవిరవుతూ గదిలో ఉష్ణోగ్రత తగ్గుతుంది. రెండు పూటలా ఇలా చేయడం వల్ల చల్లగా ఉంటుంది.

ఇంట్లో అవసరం లేనప్పుడు లైట్లు ఆర్పేయడం, ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఆఫ్ చేయడం మంచిది. లేకుంటే ఆ పరికరాలు నడుస్తున్నంత సేపూ వేడి వెలువడుతూనే ఉంటుంది. దీంతో ఇంట్లో ఉష్ణోగ్రతలు పెరిగిపోతాయి. అంతేకాదు ఎలక్ట్రానిక్ పరికరాలను ఆఫ్ చేయడం వల్ల విద్యుత్ బిల్లు కూడా తగ్గుతుంది. ఇంట్లో నేరుగా ఎండ పడని దిశల్లో ఉన్న కిటికీలు, తలుపులు తెరిచి ఉంచడం వల్ల ఇంట్లోకి గాలి ప్రవాహం పెరుగుతుంది. దానివల్ల కూడా చల్లదనం కలుగుతుంది. ఇదే సమయంలో ఎండ పడే దిశల్లో ఉన్న కిటికీలను మూసివేయడం, వీలైతే ఆ కిటీకీలకు బయటివైపు నుంచి కర్టెన్లు వంటివి ఏవైనా అడ్డుగా పెట్టడం మంచిది. సాయంత్రం కాగానే కిటికీలను తెరిచి ఉంచాలి. అందువల్ల ఇంట్లోని వేడి బయటికి వెళ్లిపోయి.. చల్లగాలి లోపలికి వస్తుంది. వేసవి సమయంలో ఇంటి పైకప్పుపై, బయటి గోడలకు తెలుపు రంగు వేయించడం వల్ల ఇంట్లో చల్లదనం ఉంటుంది. ఇక ఇంట్లో ఎక్కువ వేడిని ఉత్పత్తి అయ్యేది వంట గదిలోనే. వంట గదిలోని వేడి బయటికి వెళ్లిపోయేలా వంట గదికి వెంటిలేటర్ ఉండేలా చూసుకోవాలి. ఈ వెంటిలేటర్లకు ఎగ్జాస్టింగ్ ఫ్యాన్లు అమర్చుకోవాలి. లేకుంటే వంట గదిలోని వేడి ఇంట్లో నిండిపోతుంది.

## మంచు గడ్డలు, నీటితో మ్యాజిక్..

ఏసీ లేకున్నా.. ఇంట్లోని ఏదైనా గదిలో బాగా చల్లదనం కావాలనుకుంటే మంచు గడ్డలు, చల్లని నీటితో సులువుగా వేడిని తగ్గించుకోవచ్చు. ఫ్రిజ్ లోంచి తీసిన ఐస్ క్యూబ్ లను గానీ, చల్లటి నీటినిగానీ ఏదైనా వెడల్పాటి పాత్రలో పెట్టి.. నేరుగా ఫ్యాన్ గాలి తగిలేలా అమర్చాలి. కొద్దిసేపటిలోనే గదిలో ఉష్ణోగ్రత బాగా తగ్గిపోవడం గమనించవచ్చు. అయితే ఆ గదిలోకి బయటి నుంచి వేడి గాలి రాకుండా తలుపులు, కిటికీలు మూసి ఉంచాలి. అప్పుడు చల్లదనం ఎక్కువ సేపు ఉంటుంది.

మంచు లేకపోయినా సరే కేవలం సాధారణ నీటిని వెడల్పాటి పాత్రలో పోసి.. నేరుగా ఫ్యాన్ గాలి తగిలేలా పెట్టినా కూడా ఆ గదిలో రెండు మూడు డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలను తగ్గించుకోవచ్చు.

## శరీరాన్నీ చల్లగా ఉంచుకోండి

మనం ఇంటిని చల్లగా ఉంచుకునేందుకు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. మన శరీరం వేడిగా ఉంటే ప్రయోజనం ఉండదు. అటు ఇంటిని చల్లగా ఉంచుకునే పని చేస్తూనే.. శరీరాన్ని చల్లబరిచేందుకు చల్లటి నీళ్లు, నిమ్మరసం, జ్యూస్ ల వంటివి తాగడం బెటర్. దీంతోపాటు రుమాలు వంటి దానికి చల్లటి నీటిలో తడిపి.. శరీరంలో రక్త ప్రసరణ చాలా ఎక్కువగా ఉండే మణికట్టు, మెడ వంటి ప్రాంతాల్లో పెట్టుకోవడం ద్వారా శరీరం చల్లబడుతుంది.

ముఖ్యంగా ఎండాకాలంలో లేత రంగు కాటన్ వస్త్రాలు ధరించడం మేలు. అంతేగాకుండా వస్త్రాలు కొంచెం వదులుగా కూడా ఉండేలా చూసుకోవాలి. కాటన్ వస్త్రాల వల్ల గాలి బాగా ఆడి, చెమట ఆరిపోతుంది. తద్వారా శరీరం చల్లగా ఉంటుంది. ఎండాకాలంలో చెమట ఎక్కువగా పట్టడం వల్ల శరీరంలోని నీటి శాతం తగ్గిపోతుంది. ఇది ప్రమాదకర పర్యవసానాలకు దారితీస్తుంది. అందువల్ల నీరు ఎక్కువగా తాగాలి. తగినంత నీరు శరీరానికి అందితే.. చెమట కూడా ఎక్కువగా పట్టి శరీరం చల్లగా ఉంటుంది.

రాత్రి పడుకునేందుకు కూడా బెడ్ పై కాటన్ దుప్పట్లను, తలగడలకు కాటన్ తొడుగులకు వేయడం వల్ల చల్లటి అనుభూతి ఉంటుంది.

బాగా వేడిగా అనిపించినప్పుడుగానీ, రాత్రి నిద్రపోయే ముందుగానీ తల స్నానం చేయడం బెటర్. దీనివల్ల శరీరంలోని వేడి తగ్గిపోయి.. ఒకటి రెండు గంటల వరకు హాయిగా ఉంటుంది. నిద్రపోయే ముందు స్నానం చేయడం వల్ల శరీరం చల్లబడడంతోపాటు నిద్ర కూడా బాగా పడుతుంది.

## త్వరలో అందుబాటులోకి కొత్త తరహా పాలిమర్

ఎండల నుంచి రక్షణ కల్పించి ఇంట్లో చల్లదనాన్ని కలిగించేలా ఇటీవలే శాస్త్రవేత్తలు కొత్త తరహా పాలిమర్ ను అభివృద్ధి చేశారు. అది సూర్యరశ్మిని చాలా వరకు పరావర్తనం చెందించే ఈ పాలిమర్ ధర కూడా తక్కువే ఉంటుందని చెబుతున్నారు. ఇళ్లు, వాణిజ్య సముదాయాలు సహా అన్ని చోట్లా ఈ పాలిమర్ పొరను వినియోగించుకోవచ్చు.

# ప్రభాస్‌తో దీపిక.. పృథ్వీరాజ్‌తో కరీనా?



బాలీవుడ్ స్టార్ హీరోయిన్‌లు దిగి వస్తున్నారు. ఇటీవలి కాలంలో సౌత్ లో ఏ హీరోతో అవకాశం వచ్చినా వదులుకునేందుకు హిందీ భామలు సిద్ధంగా లేరు. మునుపటితో పోలిస్తే ఇప్పుడు ట్రెండ్ రివర్స్‌లో ఉంది. సౌత్ స్టార్లను ఉత్తరాది భామలంతా రౌండప్ చేస్తున్నారు. ఇక్కడి స్టార్లను పాన్ ఇండియా స్టార్లుగా పరిగణిస్తున్నారు. ప్రభాస్ సరసన ఇప్పటికే దీపిక పదుకొనే, దిశా పటానీ, శ్రద్ధా కపూర్ లాంటి టాప్ బాలీవుడ్ భామలు నటించారు. తదుపరి మహేష్ సరసన ప్రియాంక చోప్రా లాంటి అగ్ర కథానాయిక నటిస్తోంది. ఇంతలోనే ఇప్పుడు మరో సౌత్ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ సరసన బాలీవుడ్ అగ్ర కథానాయిక కరీనా కపూర్ ఖాన్ నటిస్తోందని తెలుస్తోంది. మేఘనా గుల్జార్ దర్శకత్వం వహిస్తున్న %-%దైరా%-% చిత్రంలో కరీనా కపూర్ తో కలిసి పృథ్వీరాజ్ సుకుమారన్ నటించనున్నారు. దైరా క్రైమ్ థ్రిల్లర్ కథాంశం.. హారర్ ఎలిమెంట్స్ తో రక్తి కట్టించనుందని సమాచారం. దెయ్యం ఉందా లేదా? అనే ఎలిమెంట్ ని తెరపై ఆవిష్కరిస్తున్నారు. కరీనా తొలిసారిగా పృథ్వీరాజ్ తో తెరపై జతకడుతోంది. మేఘనా, అద్భుతమైన కరీనా కపూర్ ఖాన్, టీం జంగ్లీ పిక్చర్స్‌తో కలిసి పనిచేయడానికి ఉత్సాహంగా ఉంది! అని అతడు వ్యాఖ్యానించాడు. దైరా కంటే ముందు, మేఘనా గుల్జార్ పలు బ్లాక్ బస్టర్ చిత్రాలను తెరకెక్కించారు. రాజీ, చపక్, సామ్ బహదూర్ వంటి కొన్ని హార్డ్ హిట్టింగ్ సినిమాలకు మేఘనా దర్శకత్వం వహించారు. దైరా చిత్రాన్ని పాన్ ఇండియా రేంజులో ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ఇటీవలే ప్రభాస్ %-%సలార్%-% చిత్రంతో పృథ్వీరాజ్ పేరు మార్మోగింది. అలాగే అతడు బాలీవుడ్ అగ్ర హీరోల సినిమాల్లో విలన్ గా నటించాడు. ఎల్2 ఎంపూరన్ తో దర్శకనటుడిగా మరోసారి అతడి పేరు మార్మోగింది. ఇలాంటి సమయంలో పృథ్వీరాజ్ మరొక హిందీ ప్రాజెక్ట్‌పై సంతకం చేసి, అదే విషయాన్ని తన సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. బెబో కరీనాతో స్క్రీన్ చేసుకోవడంపై తన ఉత్సాహాన్ని ప్రకటించాడు.

## సొగసైన తెల్లని దుస్తులలో సంచనా నటరాజన్ గ్రేస్‌ఫుల్ లుక్



## షీ అవార్డ్‌లో వరలక్ష్మి శరత్‌కుమార్ తెల్లటి డ్రెస్‌లో గ్లామరస్ లుక్‌లో నెయిల్స్



# సమస్య ఏదైనా తగ్గేదేలే అంటున్న హీరోయిన్లు



ఎలాంటి సమస్యనై నా, ఎన్ని ఇబ్బందులనైనా ధైర్యం, సంకల్పంతో ఎదుర్కోవచ్చని చాటి చెప్తున్నారు సౌత్ హీరోయిన్లు. కేవలం ఆన్ స్క్రీన్ పైనే కాదు, ఆఫ్ స్క్రీన్ లో కూడా తాము స్ట్రాంగే అని నిరూపిస్తున్నారు మన హీరోయిన్లు. వారిలో నభా నటేష్, రకుల్ ప్రీత్ సింగ్, సమంత, రష్మిక ఉన్నారు.ఒక ఆరు నెలల ముందు జిమ్ లో 80 కేజీలు బరువు లిఫ్ట్ చేస్తున్నప్పుడు అనుకోకుండా గాయపడింది రకుల్ ప్రీత్ సింగ్. చిన్న గాయమే కదా తగ్గిపోతుందనుకుని ముందు దాన్ని అశ్రద్ధ చేసిందట రకుల్. కానీ ఉండేకొద్దీ ఆ ప్రాబ్లమ్ చాలా పెద్దదైందని, దాని వల్ల ట్రీట్‌మెంట్ తీసుకోవాల్సి వచ్చిందని, ఆరు నెలలుగా ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నప్పటికీ ఇంకా పూర్తిగా కోలుకోలేదని చెప్తోంది. అయితే దాని తీవ్రత గతంలో కంటే ఇప్పుడు కాస్త తగ్గిందని, మెల్లిగా ఇప్పుడు తన పనులు తాను చేసుకోగలుగుతున్నానని, అన్నీ సిట్యుయేషన్స్ మనకు అనుకూలంగానే ఉండవని, కొన్నిసార్లు మన మైండ్, బాడీ మనకు ఏవో చెప్పడానికి ట్రై చేస్తాయని వాటిని వింటూ ఆ దారిలో నడవాలని ఏదీ అతిగా చేయకూడదని, అప్పుడే మంచి ఆరోగ్యం దక్కుతుందని రకుల్ ప్రీత్ సింగ్ తెలిపింది.నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన నభా నటేష్ కొన్నాళ్ల కిందట యాక్సిడెంట్ కు గురై తీవ్రంగా గాయపడింది. దీంతో సినిమాలకు దూరమవాల్సి వచ్చింది నభా. ఇప్పుడు ఆ గాయం నుంచి కోలుకున్న నభా, మళ్లీ వరుస సినిమాలతో అలరించడానికి రెడీ అవుతోంది. రెస్ట్ తీసుకున్న టైమ్ లో సమయం విలువ తెలిసిందని, ఆ టైమ్ లో ఎన్నో విషయాలు నేర్చుకున్నానని నభా తెలిపింది.

ఇక సమంత మయోసైటిస్ సమస్యతో ఎంత ఇబ్బంది పడిందో అందరికీ తెలుసు. ఆ వ్యాధికి ట్రీట్‌మెంట్ తీసుకోవడానికే సమంత సినిమాల నుంచి గ్యాప్ కూడా తీసుకుంది. సిటాడెల్ సెట్స్ లో ఆ వ్యాధి వల్ల ఎన్నోసార్లు స్పృహ తప్పి పడిపోయిందట సమంత. ఎలాగైనా ఆ ప్రాజెక్టు పూర్తైతే చాలని ఎన్నో సార్లు అనుకున్నానని చెప్తున్న సమంత ఇప్పుడు ఆ సమస్య నుంచి పూర్తిగా కోలుకుని వరుస ప్రాజెక్టులతో బిజీ అవుతూ నిర్మాతగా కూడా కొత్త వ్యాపారాన్ని మొదలుపెట్టి సత్తా చాటాలని చూస్తుంది.వీరంతా ఒకెత్తయితే రష్మిక మరింత స్పెషల్. కాలికి గాయమైనా కట్టు కట్టుకుని, నడవలేకపోయినా తన పని తాను చేసుకుంటూ వెళ్లుంది. నడవలేని సిట్యుయేషన్ లో ఉన్నా వీల్ ఛైర్ లో ఉండి కూడా సినిమా ప్రమోషన్స్ కు హాజరై అందరినీ ఆశ్చర్యపరించి. ఆ కాలి గాయం మరో 9 నెలల పాటూ అంతే ఉంటుందని, అందుకే అది తగ్గేవరకు వెయిట్ చేయకుండా కమిట్ అయిన వర్క్స్ ను పూర్తి చేస్తున్నానని రష్మిక అంటోంది. కాలు బాలేకపోయినా రష్మిక ప్రమోషన్స్ లో పాల్గొంటున్న తీరు అందరినీ ఇన్‌స్పైర్ చేస్తుందని రీసెంట్ గా సల్మాన్ ఖాన్ కూడా ఆమెను పొగిడిన సంగతి తెలిసిందే.